# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక


తెలుగు

3rd ANNIVERSARY CELEBRATIONS




ఈ జ్యూస్ వారానికి 3 గ్లాసులు తీసుకుంటే చాలు..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 04 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 338/ పేజీలు : 8 / వెల : రూ.5/-

## పేపర్ మిల్లు కార్మికులకు అన్యాయం

# జరగనివ్వను

### సీఎం చంద్రబాబు హామీ

- పేపరు మిల్లు యాజమాన్యం, కార్మికులకు మధ్య ఉన్న సమస్యలు సీఎం దృష్టికి...
- వేతన సవరణ సమస్యకు పరిష్కారం దొరికేలా చూడాలి
- సమస్యను పరిష్కరించి కార్మికులకు అన్యాయం జరగకుండా చూస్తా..: సీఎం చంద్రబాబు

**అమరావతి :** రాజమహేంద్రవరం పేపర్ మిల్లు కార్మికులకు అన్యాయం జరగనివ్వనని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. పేపర్ మిల్లు కార్మికుల వేతన సవరణ విషయమై భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ తదితరులు సీఎంను కలిశారు. పేపరు మిల్లు యాజమాన్యం, కార్మికులకు మధ్య ఉన్న సమస్య వివరాలను నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వేతన సవరణ సమస్యకు పరిష్కారం దొరికేలా చూడాలని కోరారు. సమస్యను పరిష్కరించి కార్మికులకు అన్యాయం జరగకుండా చూస్తానని నేతలకు సీఎం చంద్రబాబు హామీఇచ్చారు.

## ఢిల్లీ ఎన్నికల్లో పోటీకి భాజపా అధ్యక్షుడు దూరం..



దేశ రాజధాని ఢిల్లీ లో ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఢిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ ఈ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది.

..2వ పేజీలో

## ట్రిపుల్ ఆర్ సౌత్ పార్ట్‌పై సీఎం రేవంత్ రెడ్డి...

# కీలక నిర్ణయం..!

### రీజనల్ రింగ్ రోడ్డును సూపర్ గేమ్‌ఛేంజర్‌గా భావిస్తుంది తెలంగాణ ప్రభుత్వం



- వీలైనంత త్వరగా నిర్మించేందుకు ప్రణాళికలు రచిస్తోంది
- రీజనల్ రింగ్ రోడ్ ఉత్తరభాగం నిర్మాణంలో కీలక ముందడుగు
- ట్రిపుల్ ఆర్ నిర్మాణానికి కేంద్రం టెండర్లను ఆహ్వానించింది
- ఫిబ్రవరి 14 వరకు టెండర్లను స్వీకరించనున్నారు అధికారులు
- టెండర్లు పూర్తవగానే పనులను స్పీడప్ చేసేందుకు ప్లాన్ చేస్తోంది

రీజనల్ రింగ్ రోడ్ (ట్రిపుల్ ఆర్) ప్రాజెక్టు గురించి సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం(జనవరి 3) సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా నార్త్ పార్ట్ పై కేంద్రం ఇటీవల టెండర్లు పిలిచింది. ఈ భాగంలో 95 శాతం భూసేకరణ పూర్తయినట్లు సమాచారం. త్వరగా టెండర్లు ఖరారు చేసి, పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది కేంద్ర ప్రభుత్వం. అయితే నిధుల సమీకరణపై సర్కార్ కసరత్తు మొదలు పెట్టింది. సౌత్ పార్ట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా నిర్మించాలని నిర్ణయం తీసుకోగా, డీపీఆర్ తయారీకి టెండర్లను ఆహ్వానించింది. అయితే, టెండర్ దాఖలు చేయడానికి ఏ ఒక్క కంపెనీ ముందుకు రాకపోవడంతో మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చింది. సౌత్ పార్ట్ నిర్మాణానికి దాదాపు రూ.18,000 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేశారు.

..2వ పేజీలో

రీజనల్ రింగ్ రోడ్డును సూపర్ గేమ్‌ఛేంజర్‌గా భావిస్తుంది తెలంగాణ ప్రభుత్వం. వీలైనంత త్వరగా నిర్మించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. రీజనల్ రింగ్ రోడ్ ఉత్తరభాగం నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ట్రిపుల్ ఆర్ నిర్మాణానికి కేంద్రం టెండర్లను ఆహ్వానించింది. ఫిబ్రవరి 14 వరకు టెండర్లను స్వీకరించనున్నారు అధికారులు. టెండర్లు పూర్తవగానే పనులను స్పీడప్ చేసేందుకు ప్లాన్ చేస్తోంది రేవంత్ సర్కార్.



# మహిళలకు ఉచిత బస్సు..!

### కర్ణాటకలో ఏపీ మంత్రుల అధ్యయనం

- ఇందులో భాగంగా ఉపసంఘం సభ్యులు కర్ణాటకలో పర్యటిస్తున్నారు
- కర్ణాటక మంత్రి రామలింగారెడ్డి సహా అధికారులతో వారు సమావేశం
- కర్ణాటక బస్సుల్లో ప్రయాణిస్తూ మంత్రుల కమిటీ వివరాలు అడిగి తెలుసుకుంది

**బెంగళూరు:** మహిళలకు ఉచిత బస్సు పథకంపై ఏపీలోని మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తోంది. ఇందులో భాగంగా ఉపసంఘం సభ్యులు కర్ణాటకలో పర్యటిస్తున్నారు. కర్ణాటక మంత్రి రామలింగారెడ్డి సహా అధికారులతో వారు సమావేశమయ్యారు. ఈ మేరకు బెంగళూరులో కర్ణాటక మంత్రిని ఏపీ మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి, అనిత, సంధ్యారాణి కలిశారు. ఆ రాష్ట్రంలో అమలవుతున్న ఉచిత బస్సు ప్రయాణంపై అధ్యయనం చేశారు. కర్ణాటక బస్సుల్లో ప్రయాణిస్తూ మంత్రుల కమిటీ వివరాలు అడిగి తెలుసుకుంది.

## ప్రధాని కార్యాలయంలో వంట చేసేవారు, డ్రైవర్లు, క్లర్క్‌ల జీతం ఎంతో తెలుసా..?

దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆఫీస్ దేశంలోనే చాలా కీలకం. ప్రధాని కార్యాలయానికి భద్రతా అంతా ఇంతా కాదు. ఎప్పుడు కూడా నిఘా నీడలో ఉంటుంది.

..2వ పేజీలో



## విజన్-2047పై ముందుకే..

# వెనకడుగు వేసేది లేదు

- విజయవాడ పటమటలోని దత్త పీఠాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి
- సీఎంకు స్వాగతం పలికిన గణపతి సచ్చిదానంద స్వామి
- రాష్ట్రంలోని 42 ప్రాంతాల్లో చేపట్టబోయే దత్త క్షేత్రనాథ్ యాత్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీఎం
- "స్వామీజీని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా.. సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నా... సమాజహితం కోసమే సచ్చిదానంద పనిచేస్తున్నారు నా కష్టాలు తొలగాలని పూజలు చేసి నాకు ప్రసాదం అందించారు
- 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం
- ఉమ్మడి రాష్ట్రంలో విజన్-2020 ప్రకటిస్తే చాలా మంది తప్పుబట్టారు
- ఇప్పుడు విజన్-2047 గురించి ఆలోచిస్తున్నాం.. సంపద రావాలి.. ప్రజలు సంతోషంగా ఉండాలి : సీఎం చంద్రబాబు

..2వ పేజీలో

**విజయవాడ :** విజయవాడ పటమటలోని దత్త పీఠాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి గణపతి సచ్చిదానందస్వామితో చంద్రబాబు సమావేశమయ్యారు. సీఎంకు స్వాగతం పలికిన గణపతి సచ్చిదానంద స్వామి.. తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం రాష్ట్రంలోని 42 ప్రాంతాల్లో చేపట్టబోయే దత్త

## నాకు అద్దాల మేడ లేదు.. పేదల కోసం...

# కోట్ల ఇళ్లు నిర్మించాం..!!

### ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై ప్రధాని మోదీ విమర్శలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు.

- ప్రజలకు సౌకర్యాలను కల్పించడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైంది
- మోదీ తన కోసం ఇల్లు కట్టుకోలేదన్న విషయం దేశం మొత్తానికి తెలుసు
- గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లను నిర్మించాం..
- పేదల కలలను సాకారం చేసి చూపిచ్చాం...
- బహిరంగంగానే అవినీతికి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు..
- గత పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టు ముట్టింది..
- ప్రజలు దానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధమయ్యారు..
- భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ

2లో



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారటీ ఆధ్వర్యంలో నిర్మించిన పలు నివాస సముదాయాలను ప్రారంభించిన ఆయన.. ఇటీవల చోటుచేసుకున్న సీఎం అధికారిక నివాసం పునరుద్ధరణ వివాదాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని, కానీ.. తానేమీ అద్దాల మేడ కట్టుకోలేదన్నారు. ఈ సందర్భంగా అధికార పార్టీని విపత్తుగా పేర్కొన్న మోదీ.. ప్రజలకు సౌకర్యాలను కల్పించడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైందన్నారు. "మోదీ తన కోసం ఇల్లు కట్టుకోలేదన్న విషయం దేశం మొత్తానికి తెలుసు. అయినప్పటికీ గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లను నిర్మించి వారి కలలను సాకారం చేశాం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆప్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన మోదీ.. లిక్కర్, స్కూల్, పొల్యూషన్ స్కామ్‌లకు పాల్పడ్డారని

సూర్య



# ట్రిపుల్ ఆర్ సౌత్ పార్ట్‌పై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం..!



**(మొదటిపేజి తరువాయి)** ఈ నిధుల కోసం జైకా, వరల్డ్ బ్యాంక్ వంటి సంస్థల నుండి రుణాలను పొందే యోచనలో ఉంది సర్కార్. కానీ ప్రాజెక్టు వ్యయం అధికంగా ఉండే అవకాశం, ప్రస్తుత పరిస్థితుల్లో అంత పెద్ద మొత్తంలో రుణాలు తీసుకోవడంపై ప్రభుత్వం పునరాలోచనలో పడింది. ఇదే సమయంలో, సౌత్ పార్ట్ నిర్మాణ బాధ్యతను కేంద్రమే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. భూసేకరణ, అటవీ అనుమతులు, అలైన్‌మెంట్‌లో సమీప ప్రాంతాల ప్రాముఖ్యత వంటి అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షలో చర్చించనున్నారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో నేషనల్ హైవే పనుల పురోగతి, భూసేకరణ సమస్యల గురించి సంబంధిత అధికారులతో సీఎం సమాచారం తీసుకోనున్నారు. సమీక్షకు ముందు గురువారం(జనవరి 2) ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, సెక్రటరీ దాసరి హరిచందన, ఎన్‌హెచ్ఏఐ ప్రాంతీయ అధికారి శివశంకర్‌తో సీఎస్ శాంతి కుమారి సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్రిపుల్ ఆర్‌పై సమగ్ర సమీక్ష నిర్వహించనున్నారు.

### నాకు అద్దాల మేడ లేదు..

## పేదల కోసం కోట్ల ఇళ్లు నిర్మించాం

**(మొదటిపేజి తరువాయి)** ఆరోపించారు. బహిరంగంగానే అవినీతికి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. గత పదేళ్లుగా దిల్లీని ఓ విపత్తు చుట్టు ముట్టిందని.. ప్రజలు దానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధమయ్యారని అన్నారు.

### విజన్-2047పై ముందుకే..

## వెనకడుగు వేసేది లేదు

**(మొదటిపేజి తరువాయి)** క్షేత్రనాథ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "స్వామీజీని దర్శించుకోవడం నా అదృష్టంగా



భావిస్తున్నా. సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నా. సమాజహితం కోసమే సచ్చిదానంద పనిచేస్తున్నారు. నా కష్టాలు తొలగాలని పూజలు చేసి నాకు ప్రసాదం అందించారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం. ఉమ్మడి రాష్ట్రంలో విజన్-2020 ప్రకటిస్తే చాలా మంది తప్పుబట్టారు. కానీ ఆ విజన్ ఫలితాలు ఇవాళ అందరికీ కనిపిస్తున్నాయి. ఇప్పుడు విజన్-2047 గురించి ఆలోచిస్తున్నాం. సంపద రావాలి.. ప్రజలు సంతోషంగా ఉండాలి. ఈ విషయంలో ముందుకు వెళ్లడమే తప్ప వెనకడుగు వేసేది లేదు. ఆధ్యాత్మిక భావన మనలో ఉండాలి. ఎప్పుడూ యథార్థాన్ని చెప్పే పరిస్థితిలో మనం ఉండాలి. భగవంతుడి ఆశీస్సులు కూడా తోడుగా ఉండాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలి. పేదరికం పూర్తిగా పోవాలి. ప్రజలు సంతోషంగా ఉండాలని నేను కోరుకుంటున్నా. ఆ దిశగా కృషి చేస్తాం. ప్రజలు నాపై నమ్మకం పెట్టుకోవాలి.. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర వైపు తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకుంటాను" అని చంద్రబాబు అన్నారు. గణపతి సచ్చిదానందస్వామి మాట్లాడుతూ.. "కృష్ణానది ఒడ్డున జరిగిన సభను మర్చిపోలేను. చంద్రబాబు కర్మ యోగి.. ఆయన సంకల్పించిన పనులు నిర్విఘ్నంగా జరుగుతాయి. చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండటమే కాకుండా స్వర్ణాంధ్ర సాకారం కావడం తథ్యం. ఆయనకు కనకదుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నా" అని తెలిపారు.

### దిల్లీ ఎన్నికల్లో పోటీకి...

## భాజపా అధ్యక్షుడు దూరం..



**దేశ రాజధాని దిల్లీ లో ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. దిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ ఈ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది.**

**దిల్లీ:** దిల్లీలో ఫిబ్రవరిలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ పూర్తి అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. మరోవైపు భాజపా ఇప్పటి వరకు ఒక్క జాబితాను కూడా విడుదల చేయలేదు. ఈ క్రమంలో సచ్‌దేవ పోటీ అంశంపై చర్చ జరుగుతుండగా.. ఆయన ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే.. దీనిపై స్పష్టత లేదు. మరోవైపు ఎన్నికలు సమీపిస్తుండగా.. పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. దిల్లీలో ఓటర్లకు భాజపా నగదు పంపిణీ చేస్తోందని ఆప్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈమేరకు ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆరెస్సెస్ అధ్యక్షుడు మోహన్ భాగవత్‌కు ఇటీవల లేఖ రాశారు. కమలం పార్టీ చేస్తున్న తప్పిదాలను ఆరెస్సెస్ ఆమోదిస్తుందా? అని అందులో ప్రశ్నించారు. ఈ లేఖపై భాజపా స్పందిస్తూ.. ఇలా మీడియా దృష్టిని ఆకర్షించడం కోసం ఆరెస్సెస్ అధ్యక్షుడికి లేఖ రాయడానికి బదులు ఆ సంస్థ నుంచి సేవా స్ఫూర్తిని నేర్చుకోవాలని కేజ్రీవాల్‌కు హితవు పలికింది. అబద్ధాలు చెప్పడం మానుకోవడానికి నూతన సంవత్సరం రోజున తీర్మానించుకోవాలని కేజ్రీవాల్‌కు సచ్‌దేవ మరో లేఖ రాశారు.

### కారు నెంబర్ ప్లేట్ చూసి బిత్తరపోయిన

## పోలీసులు.. తనిఖీ చేయగా..

**అనకాపల్లి జిల్లాలో ఓ కారు నెంబర్ ప్లేట్ పోలీసులకు ఆలోచనలో పడేసింది.. ఎందుకంటే ఆ కారుకు ఉన్న రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్ ఏపీ ది... దాని ఆధారంగా వివరాలు ఆరా తీస్తే సరిపోలడం లేదు.. ఏమిటబ్బా ఈ కన్ఫ్యూజన్ అని డ్రైవర్ను ప్రశ్నిస్తే..**





అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరం మండలం అడ్డరోడ్డు వద్ద ఓ కారు అనుమానాస్పదంగా ఉంది. ఓ లాడ్జ్ సమీపంలో కారును పార్క్ చేసి పెట్టారు. కారులో అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు కూడా ఉన్నారు. వారిని ప్రశ్నిస్తే రాజస్థాన్‌కు చెందిన వారిగా గుర్తించారు పోలీసులు. ఎందుకు వచ్చారు అనే ఆరా తీస్తే పొంతనలేని సమాధానం చెప్పారు. అయితే కారుకు ఏపీ రిజిస్ట్రేషన్ తో నెంబర్ ప్లేట్ ఉంది.. కానీ అందులో ఉన్నది రాజస్థాన్ కు చెందిన వాళ్లు. దీనిపై కూపీ లాగారు పోలీసులు. ఈలోగా కారును అనుమానంతో చెక్ చేస్తే.. 22 ప్యాకెట్లు కనిపించాయి. వాటిలో 110 కిలోల గంజాయి ఉంది. కారుకు ఉన్న రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్ వివరాలపై ఆరా తీసిన పోలీసులకు దిమ్మ తిరిగి మైండ్ బ్లాంక్ అయింది. విషయం ఏంటంటే రాజస్థాన్ రిజిస్ట్రేషన్ తో ఉన్న కారు నెంబర్ ప్లేట్ పై ఏపీకి చెందిన మరో రిజిస్ట్రేషన్ నెంబరు ప్లేటును అమర్చారు. ఆన్లైన్లో ఆరా తీసి ప్రశ్నిస్తే అసలు గుట్టు బయటపడింది. ఒరిస్సా నుంచి గంజాయి కొనుగోలు చేసి రాజస్థాన్‌కు తరలిస్తున్నట్టు గుర్తించారు పోలీసులు. కారును కోటవురట్ల ఎస్సై రమేష్, సీఐ రామకృష్ణ సీజ్ చేశారు.

### టాలీవుడ్‌పై చంద్రబాబు

## షాకింగ్ కామెంట్స్..!

నగరంతో పాటు చుట్టుపక్కల పరిసరాల్లో షూటింగ్‌లకు అవకాశాలు, భారీ స్టూడియోలు ఉండటం ప్లస్ పాయింట్. ఇక నగరంలో ఉన్న సదుపాయాలు కూడా టాలీవుడ్‌ను



ఆకర్షించాయి. అయితే ఇటీవల సంధ్య థియేటర్ ఘటన.. తదనంతరం జరుగుతున్న రాజకీయ పరిణామాలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు సినీ సర్కిల్‌లో చర్చనీయాంశంగా మారాయి. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కల్పించిన అవకాశాల వల్లే టాలీవుడ్‌కు ఇప్పుడు హైదరాబాద్ హబ్?గా మారిందన్నారు సీఎం చంద్రబాబు. ఇప్పుడు తెలుగు సినిమాలకు ఓవర్సీస్ మార్కెట్ బాగా పెరిగిందన్నారు. టాలీవుడ్‌కు అమరావతిలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు సీఎం చంద్రబాబు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే చంద్రబాబు వ్యాఖ్యలు బట్టి చూస్తుంటే.. టాలీవుడ్‌ను ప్రోత్సహించడానికి అవసరమైన సదుపాయాలు, ప్రోత్సాహకాలు అందించేందుకు చంద్రబాబు సర్కార్ సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. అంతేకాదు తెలుగు సినిమా ఇండస్ట్రీకి అమరావతి వేదిక కాబోతోందని%శ%
హైదరాబాద్‌లో మాదిరిగానే అమరావతిలో పెద్ద పెద్ద స్టూడియోలు వస్తాయనీ.. ఏపీలో అధిక సంఖ్యలో షూటింగ్‌లు జరిగే అవకాశం ఉందనీ టాక్ ఆఫ్ ది టాలీవుడ్.

## ఈ జ్యూస్ వారానికి 3 గ్లాసులు తీసుకుంటే చాలు.. ఈ సమస్యలన్నీ నయమవుతాయట..!

**తెలుగులో బేరీపండుగా పిలిచే పియర్ ఫ్రూట్ రుచిలో ఎంతో మధురంగా ఉండటమే కాదు. ఈ పండులో అద్భుతమైన పోషకాలు నిండివున్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లుగా ఉంటాయి. అయితే, వారానికి 3గ్లాసులు పియర్‌ఫ్రూట్ జ్యూస్ తీసుకోవటం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకోండి.**

పియర్ ఫ్రూట్.. ఈ పండు ఆరోగ్యానికి చాలా మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది అనేక రకాల వ్యాధుల నుండి రక్షిస్తుంది. ఇందులో విటమిన్ సి, కార్బోహైడ్రేట్, ఫైబర్, కాపర్, జింక్, పొటాషియం, కాల్షియం మొదలైన పోషకాలు పియర్‌ఫ్రూట్‌లో పుష్కలంగా ఉన్నాయి. పియర్ ఫ్రూట్.. ఈ పండు ఆరోగ్యానికి చాలా మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది అనేక రకాల వ్యాధుల నుండి రక్షిస్తుంది. ఇందులో విటమిన్ సి, కార్బోహైడ్రేట్, ఫైబర్, కాపర్, జింక్, పొటాషియం, కాల్షియం మొదలైన పోషకాలు పియర్‌ఫ్రూట్‌లో పుష్కలంగా ఉన్నాయి. పియర్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది ప్రేగు కదలికలో సహాయపడుతుంది. మలబద్ధకంతో బాధపడుతుంటే, వారానికి రెండు మూడు సార్లు పియర్ ఫ్రూట్ లేదంటే జ్యూస్ తాగిన కూడా మంచిలి ఫలితాలు పొందుతారని చెబుతున్నారు. పియర్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది ప్రేగు కదలికలో సహాయపడుతుంది. మలబద్ధకంతో బాధపడుతుంటే, వారానికి రెండు మూడు




సార్లు పియర్ ఫ్రూట్ లేదంటే జ్యూస్ తాగిన కూడా మంచిలి ఫలితాలు పొందుతారని చెబుతున్నారు. ఈ పండు మలబద్ధకం, మధుమేహం సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది చర్మం, జుట్టుకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పియర్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇందులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ పండు మలబద్ధకం, మధుమేహం సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది చర్మం, జుట్టుకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పియర్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇందులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. పియర్స్‌లో రాగి సమృద్ధిగా ఉంటుంది. ఇది థైరాయిడ్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులోని పోషకాలు థైరాయిడ్ రోగులకు మేలు చేస్తాయి. విటమిన్-%దీ%3, విటమిన్-%దీ%6 బేరిలో తగినంత పరిమాణంలో ఉంటాయి. ఇది మెదడు అభివృద్ధికి సహాయపడుతుంది. పియర్స్‌లో రాగి సమృద్ధిగా ఉంటుంది. ఇది థైరాయిడ్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులోని పోషకాలు థైరాయిడ్ రోగులకు మేలు చేస్తాయి. విటమిన్-%దీ%3, విటమిన్-%దీ%6 బేరిలో తగినంత పరిమాణంలో ఉంటాయి. ఇది మెదడు అభివృద్ధికి సహాయపడుతుంది. పియర్‌ఫ్రూట్‌ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఫైబర్, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు రోజువారీ ఆహారంలో ఈ పండ్లను చేర్చుకోవచ్చు. పియర్‌ఫ్రూట్‌ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఫైబర్, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు రోజువారీ ఆహారంలో ఈ పండ్లను చేర్చుకోవచ్చు.

### తిన్న ఆహారం జీర్ణ కావడం లేదా..

## ఈ ఫుడ్స్ తీసుకుంటే చాలు..

**వయసు పెరిగే కొద్దీ జీర్ణ సమస్యలు అనేవి ఎదురవుతూ ఉంటాయి. ఇలాంటి సమయంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. జీర్ణ వ్యవస్థ పని తీరును మెరుగు పరిచేందుకు ఎన్నో రకాల ఆహారాలు ఉన్నాయి. వీటిని తరచూ తీసుకుంటే ఈ సమస్య నుంచి బయట పడొచ్చు..**

ఆహారాలను జీర్ణం చేసి, పోషకాలు శరీరానికి అందించడంలో జీర్ణ వ్యవస్థ చేసే పాత్ర చాలా ముఖ్యం. ఒక్కోసారి ఈ జీర్ణ వ్యవస్థ సరిగా పని చేయదు. తిన్న ఆహారం జీర్ణం




చేయడానికి కూడా చాలా సమయం తీసుకుంటుంది. జీర్ణ వ్యవస్థ పని తీరు సరిగా లేకపోతే గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం సమస్య వంటివి తలెత్తుతాయి. ఆహారాలను జీర్ణం చేసి, పోషకాలు శరీరానికి అందించడంలో జీర్ణ వ్యవస్థ చేసే పాత్ర చాలా ముఖ్యం. ఒక్కోసారి ఈ జీర్ణ వ్యవస్థ సరిగా పని చేయదు. తిన్న ఆహారం జీర్ణం చేయడానికి కూడా చాలా సమయం తీసుకుంటుంది. జీర్ణ వ్యవస్థ పని తీరు సరిగా లేకపోతే గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం సమస్య వంటివి తలెత్తుతాయి. జీర్ణ వ్యవస్థ పని తీరును మెరుగు పరచేందుకు ఇప్పుడు చెప్పే ఆహారాలు తీసుకుంటే చాలా హెల్ప్ చేస్తాయి. పెరుగులో ప్రో బయోటిక్స్ అనేవి ఎక్కువగా ఉంటాయి. జీర్ణ వ్యవస్థ పని తీరు సరిగా లేనప్పుడు పెరుగు, మజ్జిగ తీసుకుంటే సరిపోతుంది. జీర్ణ వ్యవస్థ పని తీరును మెరుగు పరచేందుకు ఇప్పుడు చెప్పే ఆహారాలు తీసుకుంటే చాలా హెల్ప్ చేస్తాయి. పెరుగులో ప్రో బయోటిక్స్ అనేవి ఎక్కువగా ఉంటాయి. జీర్ణ వ్యవస్థ పని తీరు సరిగా లేనప్పుడు పెరుగు, మజ్జిగ తీసుకుంటే సరిపోతుంది. యాపిల్ కూడా జీర్ణ వ్యవస్థ పని తీరును మెరుగు పరచడంలో చాలా హెల్ప్ చేస్తుంది. ఇందులో పెక్టిన్ రసాయనం.. జీర్ణ సమస్యలు రాకుండా చేస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. మీకు డైజేషన్ సమస్య ఉన్నప్పుడు యాపిల్ తినొచ్చు. యాపిల్ కూడా జీర్ణ వ్యవస్థ పని తీరును మెరుగు పరచడంలో చాలా హెల్ప్ చేస్తుంది. ఇందులో పెక్టిన్ రసాయనం.. జీర్ణ సమస్యలు రాకుండా చేస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. మీకు డైజేషన్ సమస్య ఉన్నప్పుడు యాపిల్ తినొచ్చు. అదే విధంగా సోంపు తిన్నా జీర్ణ వ్యవస్థ కదలికలు సరిగ్గా ఉంటాయి. బొప్పాయి పండు తిన్నా కూడా జీర్ణ వ్యవస్థ పని తీరును మెరుగు పరిచి, తిన్న ఆహారాన్ని జీర్ణం అయ్యేలా చేస్తుంది. ఇతర సమస్యలు రాకుండా సహాయ పడుతుంది. అదే విధంగా సోంపు తిన్నా జీర్ణ వ్యవస్థ కదలికలు సరిగ్గా ఉంటాయి. బొప్పాయి పండు తిన్నా కూడా జీర్ణ వ్యవస్థ పని తీరును మెరుగు పరిచి, తిన్న ఆహారాన్ని జీర్ణం అయ్యేలా చేస్తుంది. ఇతర సమస్యలు రాకుండా సహాయ పడుతుంది. జీర్ణ సమస్యలు తలెత్తినప్పుడు బీట్ రూట్ తింటే.. తిన్న ఆహారాన్ని త్వరగా జీర్ణం చేస్తుంది. పెద్ద పేగులో మలాన్ని బయటకు పంపుతుంది. భోజనానికి ముందు పుదీనా రసం లేదా అల్లం రసం తీసుకున్నా జీర్ణ వ్యవస్థ కదలికలు సరిగ్గా పని చేస్తాయి. (%చీూఱజు%: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నా వైద్య నిపుణుల్ని సంప్రదించడం మేలు.) జీర్ణ సమస్యలు తలెత్తినప్పుడు బీట్ రూట్ తింటే.. తిన్న ఆహారాన్ని త్వరగా జీర్ణం చేస్తుంది. పెద్ద పేగులో మలాన్ని బయటకు పంపుతుంది. భోజనానికి ముందు పుదీనా రసం లేదా అల్లం రసం తీసుకున్నా జీర్ణ వ్యవస్థ కదలికలు సరిగ్గా పని చేస్తాయి. (%చీూఱజు%: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నా వైద్య నిపుణుల్ని సంప్రదించడం మేలు.)

### ప్రధాని కార్యాలయంలో వంట చేసేవారు,

## డ్రైవర్లు, క్లర్క్‌ల జీతం ఎంతో తెలుసా..?

**దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆఫీస్ దేశంలోనే చాలా కీలకం. ప్రధాని కార్యాలయానికి భద్రతా అంతా ఇంతా కాదు. ఎప్పుడు కూడా నిఘా నీడలో ఉంటుంది. అంతేకాదు ప్రధాని కార్యాలయంలో పని చేసేవారు కూడా కీలక పాత్ర పోషిస్తారు. వంట చేసేవారి నుంచి డ్రైవర్ల వరకు అందరు కీలకమే. మరి వారి జీతాలు, విధులు ఎలా ఉంటా చూద్దాం..**



ప్రస్తుత భారత ప్రధాని నరేంద్రమోడీ దేశ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన నాయకులలో ఒకరు. మన దేశ పాలనలో అత్యంత ప్రాముఖ్యత, బాధ్యత కలిగిన ప్రధాన మంత్రి కార్యాలయంలో పని చేసేవారి జీతం గురించి మీకు తెలుసా? ప్రధానమంత్రికి మద్దతుగా తెరవెనుక అవిశ్రాంతంగా పనిచేస్తున్న బృందం గురించి మీరు ఎప్పుడైనా తెలుసుకున్నారా? ప్రధానమంత్రి కార్యాలయంలో వంట చేసేవారు, డ్రైవర్లు, క్లర్క్‌ల జీతం.. ప్రాథమిక వేతనం మొదలవుతుంది. వ్యక్తిగత కార్యదర్శుల నుండి పాలసీ సలహాదారుల వరకు, భద్రతా సిబ్బంది నుండి సీనియర్ బ్యూరోక్రాట్‌ల వరకు, ఈ వ్యక్తులు ప్రధానమంత్రి కార్యాలయం సజావుగా సాగేలా చేయడంలో కీలక పాత్ర పోషిస్తారు. వారి బాధ్యతలలో తరచుగా అన్ని విషయాలు గోప్యంగా ఉంచడమే కాకుండా జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై నిపుణుల సలహాలను అందించడం, దేశంలోని అత్యంత శక్తివంతమైన కార్యాలయాలలో ఒకదాని రోజువారీ కార్యకలాపాలను నిర్వహించడం వంటివి ఉంటాయి. మీడియా నివేదికల ప్రకారం.. ప్రధానమంత్రి కార్యాలయం (PMO)లోని డ్రైవర్లు పే బ్యాండ్ లెవల్-5లోపు జీతం పొందుతారు. ఇది రూ.29,200 నుండి రూ.92,300 వరకు ఉంటుంది. ప్రధానమంత్రి కార్యాలయం (సెప్టెంబర్ 30, 2023 నాటికి) విడుదల చేసిన డేటా ప్రకారం.. PMOలో పనిచేసే డ్రైవర్ల ప్రాథమిక వేతనం, పెన్షన్ మొత్తాన్ని మినహాయించి, రూ.44,100 నుండి రూ.42,800 వరకు ఉంటుంది. ఆ సమయంలో పీఎంఓలో నలుగురు క్యాబ్ డ్రైవర్లు ఉన్నారు. 2023లో ప్రధానమంత్రి కార్యాలయం (PMO)లో పని చేసే కుక్‌లు పే బ్యాండ్ లెవల్ 1 కింద జీతం అందుకుంటారు. ఇది రూ. 18,000 నుండి రూ. 56,900 వరకు ఉన్నట్లు నివేదికల ద్వారా తెలుస్తోంది. వంట మనిషి బేసిక్ సాలరీ రూ.20,300. ప్రధానమంత్రి కార్యాలయంలో పనిచేసే క్లర్క్‌లు సాధారణ కార్యాలయ పనులతో పాటు రికార్డుల నిర్వహణకు కూడా బాధ్యత వహిస్తారు. ప్రధానమంత్రి కార్యాలయంలోని క్లర్క్‌లకు పే బ్యాండ్ లెవల్ 2 కింద రూ. 19,000 నుండి రూ. 63,200 వరకు జీతం చెల్లిస్తారు. పీఎంఓలో క్లర్క్‌కు ప్రాథమిక వేతనం రూ.33,604.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ మహిళా

# ఉపాధ్యాయ దినోత్సవం

**అణగారిన మహిళలలో అక్షర జ్యోతులను వెలిగించిన అధ్యాపకురాలు సావిత్రిబాయి పూలే :డాక్టర్ అడ్డాల**

**కాకినాడ బ్యూరో జనవరి 03సూర్య న్యూస్** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, ఐ డి ఎ సంయుక్త ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి




నట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో భారత తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యనిపుణులు కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్. అడ్డాల సత్యనారాయణ, డైరెక్టర్ డాక్టర్. నాయుడు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే సతీమణి సావిత్రిబాయి పూలే అణగారిన మహిళలలో జ్ఞానకాంతులు వెలిగించిన దేశ తొలిమహిళా అధ్యాపకురాలు అని అన్నారు. మహిళా అధ్యాపకులందరూ ఆ మహనీయురాలు ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మహిళా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ నాయుడు మాట్లాడుతూ స్త్రీ విద్య ద్వారానే సాధికారత సాధ్యమవుతుందని చాటి చెప్పిన అధ్యాపకురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనంతరం కళాశాల డేటా సైన్స్ విభాగాధిపతి జి వి విజయలక్ష్మిని దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి ఎన్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు, అధ్యాపకులు సుబ్రహ్మణ్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన

# సావిత్రిబాయి పూలే

**ఆలూరు జనవరి 03 సూర్య న్యూస్ :** మండల కేంద్రమైన ఆలూరు లో ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ,ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని




నిర్వహించడం జరిగింది. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి కళాశాల అధ్యాపకులు మంజుల, రవి కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఉమేష్ అధ్యక్షత వహించారు. సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైన, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గిరి మూర్తి ,ఐద్వా మండల అధ్యక్షురాలు శేఖన్ భీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆడపిల్లలకు వేగుచుక్క, భారత తొలి ఉపాధ్యాయిని సావిత్రీభాయి పూలే. మహారాష్ట్రలో సతారా జిల్లాకు చెందిన నయాగావ్‌లో 1831, జనవరి 3న సావిత్రిభాయి పూలే జన్మించారు. ఈమెది బాల్య వివాహం. ఆనాటి సమాజంలో స్త్రీల సమగ్ర అభివృద్ధి కోసం, అన్ని వర్గాల మహిళల విముక్తి కోసం ఉద్యమాలు ఒక వైపు జరుగుతున్నాయి. సామాజిక, ఆర్థిక దాడి, స్త్రీ అస్తిత్వాన్ని నాశనం చేసే కుట్ర మరో వైపు ప్రజల స్థితిగతులు,సాంఘిక దురాచారాలు,బాల్య వివాహాలు, సతీ సహగమనం వంటివి సావిత్రీభాయిని కదిలించాయి. సాంఘిక దురాచారాల నుండి మహిళలను విముక్తి చెందించేందుకు సంస్కరణ నాంది పలికారు. పీడిత ప్రజలను సంఘటిత పరచి, బానిస పీడన నుండి విముక్తి కోసం చేసే కృషితో పాటు స్త్రీలకు విద్య, మానవ హక్కుల ఉండాలని గళమిప్పిన దంపతులు సావిత్రీభాయి, జ్యోతిరావు పూలేలు సాంఘిక దురాచారాల నుండి విముక్తి కావాలంటే విద్య అవసరం అని, విద్య ఒక్కటే సమాజాన్ని మార్చగలదని ఆమె విశ్వసించారు. 1848లో మహారాష్ట్రలోని పూనెలో ఒక ఇంట్లో బోధన మొదలుపెట్టారు సావిత్రీభాయి పూలే. ఆమె ప్రధానోపాధ్యాయినిగా 9 మంది బాలికలతో ప్రారంభమైన ఆ బడి వేల సంఖ్యలో ఆడపిల్లలు చదువుకోవడానికి ఊపిరి పోశారు. స్త్రీలను పురుషులతో సమానంగా చూడాలని, మూఢ విశ్వాసాలను దూరంగా పారద్రోలాలని జానపద కళారూపాలను రూపొందించారు. వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ క్షురకులను చైతన్యవంతులను చేశారు. అనాథస్త్రీలకు, పిల్లలకు శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు చేయించారు. సత్యశోధక సమాజపు మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి కులాంతర, వితంతు వివాహాలను జరిపారు. అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు మహేష్, బసవరాజ్, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు బోటయ్య, నీలకంఠ నాయక్, షాషావలి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే

# జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ జనవరి 03సూర్య న్యూస్** బయ్యారంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే గారి జన్మదిన వేడుకలు ఘనంగా




నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు,అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి సావిత్రిబాయి గురించి మాట్లాడుతూ నేటి విద్యార్థులె రేపటి భావి భారత పౌరులు రూపుదిద్దుకొని సావిత్రిబాయి పూలే ఆశయ సాధనలో నడవాలని సమాజానికి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని విద్యార్థులకు ఆమె చేసిన సేవ గురించి విద్యార్థులకు అనేక విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపన సరిత మేడంని అధ్యాపకులు అందరూ కూడా శాలువతో బొకేతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు, ఎన్ఎస్ఎస్ పి ఓ కే సంతోష్,అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# హలో చేనేత...చలో ధర్మవరం

**చేనేత కుల బాంధవులు కదిరి ఎమ్మెల్యే కందికుంట ను సన్మానించడానికి భారీ వాహనాలలో తరలి వెళ్ళనున్న చేనేత కుల సంఘం నాయకులు, నేతన్నలు,కులస్తులు**

**సోమందేపల్లి జనవరి 03 సూర్య న్యూస్** మండల కేంద్రం నుండి మాస్టర్ వీవర్ మాజీ సర్పంచ్ డి.సి ఈశ్వరయ్య, సి.సి







హరి, రంగన గోపాల్, గట్ట మహేంద్ర,నేసే కుల సంఘం నాయకుల ఆధ్వర్యంలో ( 04 - 01 - 25 )శనివారం ఉదయం సోమందేపల్లి ధనలక్ష్మి రోడ్ లో ఉన్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మండపం వద్దకు చేరుకొని టిఫిన్ చేసి వాహనాలు ఏర్పాటు చేశామని హలో చేనేత చలో ధర్మవరం అనే కార్యక్రమానికిన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుకుంటున్నాము, ఈ కార్యక్రమంలో చేనేత నేసే కుల బంధవులు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ను, అలాగే రాష్ట్రవ్యాప్తంగా నేసే కుల పెద్దలను, రేపు శనివారం సన్మానించడం జరుగుతుందని, సోమందేపల్లి చేనేత నేసే సంఘం నాయకులు,నేసే కులస్తులు, చేనేతలు, పిలుపునిచ్చారు. భారీగా వాహనాలు ఏర్పాటు చేశారు ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా ముందుకు వెళదామంటూ చేనేత నేసే కుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోనే ఏకైక చేనేత నేసే కులానికి చెందిన ఎమ్మెల్యేగా ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కష్టం ఉంది అనంగానే సహాయం చేసే మనసున్న మహారాజు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ను ఘనంగా సన్మానించనున్నట్లు చేనేత నేసే కుల సంఘం నాయకులు, డి.సి ఈశ్వరయ్య, సి.సి హరి, గట్ట మహేంద్ర, రంగన గోపాల్, చేనేత నేసే కుల సంఘం తరపున ఒక ప్రకటనలో తెలిపారు.

## కళాశాల కరస్పాండెంట్ అనిల్ కు సన్మానం



**హిందూపురం జనవరి0 3సూర్య న్యూస్ :** స్థానిక పట్టణం లోని సువర్ణ భారతి కార్సెపండెంట్ అనీల్ కు తన నివాసం లొబహుజన చైతన్య వేదిక వ్యవస్థపాక అధ్యక్షులు శివరామకృష్ణ గురువారం రాత్రి సన్మానం గావించారు. ఈ సందర్బంగా లైఫ్ వరల్డ్ ఉదయకుమార్ మాట్లాడుచు అనీల్ కుమార్ గత 6నెలలు గా అమెరికా పర్యటన ముగించుకొని స్వాదేశానికి వచ్చిన సందర్బంగా ఆయన్ను కలిసి దుష్యాలువలతో సన్మానం చేయడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమం లొ పెనుగొండ రవి కుమార్, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి


**హిందూపురం జనవరి 03సూర్య న్యూస్** స్థానిక పట్టణం లోని ఎస్ డి జి ఎస్ కళాశాల లొ శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం




జరిగింది. సామాజిక సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయీ పూలే జయంతిని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎస్ డి జి ఎస్ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించడంఎంతో ఆనందదాయకం. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎస్ఎఫ్ఐ నాయకులు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ మహారాష్ట్ర రాష్ట్రంలోని సత్తార్ జిల్లాలో 1831 జనవరి 3వ తేదీన జన్మించిన సావిత్రిబాయి అతిచిన్న వయసులోనే వివాహాన్ని చేసుకుంది అప్పటినుంచి భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడిచి తొలి బాలిక పాఠశాలను ప్రారంభించిన మహిళా విద్యావేత్త అట్టడుగు వర్గాలు, మహిళల విద్య కోసం కృషి చేసిన సావిత్రిబాయీ పూలే. స్త్రీల హక్కుల కోసం పోరాడిన ధీరశాలి. బాల్య వివాహాలు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే. వితంతు వివాహాలకు బలమైన ఉద్యమాలు నడిపిన సావిత్రిబాయి పూలే ఈ రకంగా అనేక పోరాటాలు ఆ కాలంలో నిర్వహించి దానితో పాటు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించి ఆ రోజుల్లోనే అందరికీ ఆదర్శవంతంగా ఈమె నిలిచారని వారన్నారు ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని మనం ముందుకు వెళ్లాలని వారు ఉన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ డి జి ఎస్ కళాశాల ఉపాధ్యాయులు NSSPO రాజన్న ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు హసేన్, ఆఫ్రీద్, విశ్వనాథ్, నరసింహమూర్తి, హుస్సేన్, ఇంతియాజ్, మంజునాథ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్లిం కబరస్థాన్ కాంపౌండ్ కు శంకుస్థాపన చేసిన బీటెక్ రవి

**సింహాద్రిపురం జనవరి 03 సూర్య న్యూస్:** పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం ముస్లిం కబరస్థాన్ కాంపౌండ్ కు శంకుస్థాపన



చేసిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి పుప్పాల శ్రీధర్ రెడ్డి సుదర్శన రెడ్డి సింహాద్రిపురం మండల మైనార్టీ టీడీపీ నాయకులు, చర్మల రఫీ, నబిరసుల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడా మైదానంలో కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్

# ఏర్పాటు చేయాలి

**ఎమ్మెల్యే పాయంకు వినతిపత్రం అందించిన వాకర్స్ కమిటీ**

**మణుగూరు జనవరి 03 సూర్య న్యూస్:** పట్టణంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానం వాకర్స్ కమిటీ



వారు శుక్రవారం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ మాట్లాడుతూ క్రీడా మైదానంలో కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని, జీవన శైలిని మెరుగుపరచడమే లక్ష్యంగా రూపొందించ బడుతోందన్నారు. ఉదయం, సాయంత్రం గ్రౌండ్లో నడకకు వచ్చే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆర్మీ, పోలిస్ సెలెక్షన్ కోసం నిరుద్యోగ యువత ప్రతీ నిత్యం గ్రౌండ్లో నిత్య సాధన చేస్తున్నారని వారు తెలిపారు. చుట్టూ కాంపౌండ్ వాల్ లేక అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా మారి గ్రౌండ్ అంతా బీరు, మందు బాటిల్లతో నిండి పోతుందన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం చేస్తే మైదానానికి భద్రత, పర్యావరణాన్ని కాపాడడం, అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా నిరోధించేందుకు ఉపయోగ పడుతుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని వయసుల వారికి అందుబాటులో ఉండే జిమ్ పరికరాలు అన్ని వయస్సుల వారికి వ్యాయామం చేయడానికి, శరీర దృఢత్వానికి, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం, ప్రశాంతత, ఆరోగ్య పరిరక్షణ, ప్రజల మధ్య సామాజిక సంబంధాలను మెరుగు పరిచి సమాజ బంధాన్ని బలపరిస్తుందని తెలియజేశారు. అందుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి త్వరలోనే కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినందుకు వాకర్స్ కమిటి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరో షోరూం వి. భాస్కర్ రెడ్డి, సామా శ్రీనివాస రెడ్డి, రావులపల్లి రామమూర్తి, వడ్డాణం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, దొబ్బల శేషగిరిరావు, అశోక్ రెడ్డి, శంకర్ రెడ్డి, కురిమెల్ల శ్రీనివాస్, కనుకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**ఎం ఎస్ ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అనిల్ మాదిగ**

**నంద్యాల జనవరి 03 సూర్య న్యూస్** ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మాదిగ విద్యార్థుల సమైక్య జిల్లా అధ్యక్షుడు అనిల్ మాదిగ కోరారు,గురువారం కర్నూలు కు వచ్చిన రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారి



రాజీవ్ రంజన్ మిశ్రా కలస షెడ్యూల్డ్ ఉప-కులాల వర్గీకరణ పై నివేదిక అందించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో -షెడ్యూల్డ్ ఉప కులాల వర్గీకరణ న్యాయమైనదన్నారు.. రాష్ట్రంలో ఉండే షెడ్యూల్డ్ ఉప-కులాలలో ఒక వర్గమే అభివృద్ధి పథంలో ప్రయాణించకుండ అన్ని కులాల వారికి సమ న్యాయంజరగాలన్నారు, సామాజిక విద్యా రాజకీయ ఉద్యోగ పరంగా అన్ని రంగాలలోనూ జనాభా ప్రతిపాదిక ప్రకారం అన్ని ఉప కులాలను అబిసిడ్ గా వర్గీకరణ చేపట్టాలని విన్నవించారు మాన్య మందకృష్ణమాదిగ నాయకత్వం లో ముప్పై ఏళ్లుగా సాగిన మహోద్యమం లక్ష్యసాధనకు కనుచూపు మేరల్లో ఉన్న తరుణానం లో ఎస్సి లలో ఉండే 59 కులాల కళలను సాకారం చేసుకోవడానికి ఎస్సి వర్గీకరణ చేసి సామాజిక న్యాయం చేయాలనీ నివేదికలు ఇవ్వడం జరిగింది అన్ని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్ఎఫ్ మరియు అనుబంధాల నాయకులు పాల్గొన్నారు.

## బాలయ్య ఇలాకాలో పర్యటకులను దోచుకుంటున్న...

# కాంట్రాక్టర్లు,పంచాయతీ అధికారులు..!

**హిందూపురం జనవరి0 3 సూర్య న్యూస్** నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి బాలయ్య ఇలాకలో పర్యటకులను, జటాయు తీన్ పార్క్, పంచాయతీ కాంట్రాక్టర్లు, పంచాయతీ అధికారులు దోచుకుంటున్నారని లేపాక్షి మండల ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. గత 2024వ సంవత్సరం జూన్ నెల లొ పంచాయతీ అధికారులు, సంభంధిత అధికారులు వాహనాల పార్కింగ్ కొరకు వేలం పాట నిర్వహించడం జరిగింది. అప్పటి మండల విస్తరణ అధికారి శివన్న వేలం పాటదారులకు అధికంగా పాట పడుకొని పర్యాటకుల పై భారం మోపరాదు అని నొక్కి చెప్పినప్పటికి, కాంట్రాక్టర్ మాత్రం కారు కి 50రూపాయలు వసూలు చేయాలిసిఉండగా 80రూపాయలు వసూలు చేస్తూ,బైకు కు 10రూపాయలు వసూలు చేయాలసిన చోట 20 రూపాయలు వసూలు చేస్తూ కాలం వెళ్లిదిస్తున్నాడు. ఈ




తథాంగమంతా పంచాయతీ అధికారులకు తెలిసినప్పటికీ ఏనాడు కూడా కాంట్రాక్టర్ ను ప్రశ్నించిన పాపాన పోలేదని, మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. పార్కింగ్ 80 రూపాయలు వసూలు చేస్తున్నప్పుడు కనీసం పార్క్ చేసుకోవడానికి స్థలం చూపించండం లేదని, రోడ్డు ప్రక్కనే పార్కింగ్ చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని పర్యాటకులు వాపోతున్నారు, ఇప్పటికైనా సంబంధిత నాయకులు,కానీ సంబంధిత ఉన్నత అధికారులు కానీ, కనీసం కలెక్టర్ దొర అయిన కలగజేసుకొని ఈ తథంగానికి ఫుల్ స్టాప్ పెట్టాలని లేపాక్షి మండల ప్రజలు పర్యాటకులు కోరుచున్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని అధిక పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూద్దాం.

సూర్య
శనివారం 04 జనవరి, 2025

# ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి

**బహుజన సమాజ్ పార్టీ**

**హిందూపురం జనవరి 03సూర్య న్యూస్ :** స్థానిక నియోజకవర్గం శాఖ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే 194 వ జయంతి ఉత్సవాలను ఆబాద్ పేటలోని బిఎస్పీ



కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జయంతి సందర్భంగా బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే మొట్టమొదట వయోజన విద్యా కేంద్రాలను స్థాపించి భారత దేశంలో శూద్ర కులాల కు చదువు ను అందించిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే,పూలే దంపతులు సత్యశోధక్ సమాజ్ ను ప్రారంభించి బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు, సతి సహగమనానికి వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాల కొరకు మనువాద వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపిన మన దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. మహనీయులు ఆశయాలను కొనసాగించేది బిఎస్పి మాత్రమే నని మహనీయులు యొక్క జీవిత చరిత్రను పాఠ్యాంశాల ద్వారా చలనచిత్రాలు ద్వారా ప్రజలకు అందించా లన్నారు. బిఎస్పీ జిల్లా కోశాధికారి హరికుమార్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, మహిళలకు హక్కులు నిరాకరించబడిన దేశంలో ఆనాటి సమాజం కట్టుబాట్లను, సాంప్రదాయాలను, ఆదిపత్య వర్గాలను ధిక్కరించిన ధైర్యశీలి సావిత్రిబాయి పూలే అన్నారు . నియోజకవర్గ ఉపాధ్యక్షులు సుబ్బరాయప్ప మాట్లాడుతూ పురాతన కట్టుబాట్లను,సాంప్రదాయాలను నేటి ఆధునిక సమాజంలో పునరుద్ధరించాలనే మనువాదపు విధానాలను వ్యతిరే కించాలన్నారు. సీనియర్ నాయకులు పెన్నాయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ముఖ్యంగా మహిళలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు రావాలి అన్నారు. పెనుకొండ నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ మహనీయులు ఆశయాలు ఆలోచన విధానాలతో ఏర్పడిన పార్టీ బివిస్పీ అని అందరు మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లి బీఎస్పీ పార్టీ ని అభివృద్ధి కోసంపాటుపడా లన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు దాసరి ఈశ్వరయ్య, ఉపాధ్యక్షుడు మౌలాలి, కొట్నూరు గంగప్ప, నాయకులు మారుతి, చౌడప్ప, అంజినప్ప, నరసింహప్ప, హుస్సేన్, పల్లా నరసింహహులు, చాంద్ భాషా,ఆది, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వైభవం గా సావిత్రి బాయి జయంతి వేడుకలు

**హిందూపురం జనవరి 3సూర్య న్యూస్ :** స్థానిక ఎమ్ ఎస్ ఫ్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు రవికుమార్ ఆధ్వర్యంలో పురం లోని బాలాజీ కళాశాలలో సావిత్రిబాయిపూలె




194 వ జయంతి శుక్రవారం వైభవం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బాలాజీ కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రప్ప మాట్లాడుతూ సావిత్రి బాయి పూలె దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని ము ఖ్యంగా మహిళలు విద్య అభురుద్దికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారురాలు అని సమాజంలో కుల వ్యవస్థని వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప మహనీయురాలు అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో %మీాఖీ% జిల్లా అద్యేక్షులు రవికుమార్ ,భారత్ కిసాన్ యూనియన్ రాష్ట్ర అదేక్షులు సోమశేఖర్ రెడ్డి,దళిత సమైక్య జిల్లా అద్యేక్షులు నారాయణ ,%మీాఖీ% నాయకులు అనిల్,లోకేష్ కళాశాల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

### సావిత్రిబాయి పూలేకు...

## ఎమ్మెల్యే తాతయ్య నివాళులు


**జగ్గయ్యపేట జనవరి03 సూర్యన్యూస్ :** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో కమల సెంటర్లో సావిత్రిబాయి పూలే విగ్రహానికి స్థానిక



నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశంలోని తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే అన్నారు. సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి భారతదేశం సామాజిక వ్యవస్థలో అణగారిన వర్గాలకు విద్య నిషేధించబడిన కాలంలో,విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి తన భర్త మహాత్మా జ్యోతిరావుపూలే అడుగుజాడల్లో నడిచి,నిమ్న జాతుల విద్యార్థులకు చదువు నేర్పిన మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయిపూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వర రావు, సంగెపు బుజ్జిబాబు,గొట్టే నాగరాజు,ఇర్రి నరసింహారావు, సామినేని మనోహర్, నకిరకంటి వెంకట్, దువ్వల రామకృష్ణ మరియు నాయకులు మల్లెల కొండ, వేదులపూరి సైదా, గెల్లా వైకుంతేశ్వరరావు,కర్ల జోజి, కోటగిరి సుధాకర్,పునుగుపాటి పుల్లారావు, ఇనుపనూర్తి రాజు, పున్న ఉపేంద్ర, తాండవ కృష్ణ, కొర్రకూటి రాఘవ, మొగిలి శ్రీనివాసరావు, కర్నాటి రమేష్, దగ్గుపాటి శ్రీను, తూమాటి కృష్ణ, ముత్యాల శేషు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువ కెరటాలు





**కృష్ణా బ్యూరో జనవరి 03 సూర్య న్యూస్ :** మచిలీపట్నం హిందూ కాలేజీ ఆవరణలో కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ కెరటాలు కార్యక్రమం లో పాల్గొన్న APS RTC చైర్మన్ మరియు కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీ మన ప్రియతమ నాయకులు కొనకళ్ళ నారాయణ రావు,బీసీ సంక్షేమ మంత్రి సవితమ్మ,మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు ఫౌండేషన్ అధినేత కొల్లు నీలిమ,కొల్లు పూనీత్,గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ,మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమరి బాబా ప్రసాద్ , జనసేన నాయకులు బండి రామకృష్ణ , మాదివాడ రాము, గడ్డం రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన దాసు,గొర్రెపాటి గోపీచంద్,ఎలియాస్ బాషా ,యార్లగడ్డ సీతారామయ్య గారు,గోపు సత్యనారాయణ ,లంకిశెట్టి నీరజ ,సుశీల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధి సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక

## యువనాయకులు యన్. ఎం. డి ఫయాజ్

**నంద్యాల జనవరి 03 సూర్య న్యూస్** నూతన 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన యువ నాయకులు యన్. ఎం.డి ఫయాజ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఎప్పటికప్పుడు సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక లో వార్తలు ప్రచురిస్తూ పాఠకుల ఆదరణ అభిమానాలు పొందుతుందని యువ నాయకులు యన్. ఎం. డి ఫయాజ్ పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సూర్య వెలుగు 2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన టిడిపి సీనియర్




నాయకుడు 38 వార్డ్ ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుక వెళ్లడమే కాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుక వెళ్తుందన్నారు.సంచలన కథనాలు, సమాజాన్ని చైతన్య పరిచేకథనాలు ఎన్నో ప్రచురిస్తూ సూర్య వెలుగు ముందుందన్నారు, కార్యక్రమంలో యువ నాయకులు ఎండి ఫయాజ్ 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు,తాటికొండ మహేష్ ,నంద్యాలస్టాఫ్ రిపోర్టర్ పవన్, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### సూర్య వెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన

## ప్రముఖ డెంటల్ డాక్టర్ ఎండి సమీవుల్లా

**నంద్యాల జనవరి 03సూర్య న్యూస్ :** పట్టణంలోని సమీ డెంటల్ హాస్పిటల్ ఎండి ప్రముఖ డాక్టర్ సమీవుల్లా. చేతుల మీదగా సూర్య వెలుగు జాతీయ దినపత్రిక 2025,



నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సమీ డెంటల్ హాస్పిటల్ ఎండి ప్రముఖ డాక్టర్ సమీవుల్లామాట్లాడుతూ నిజాయితీకి నిలువెత్తు రూపమైన జాతీయ తెలుగు దినపత్రిక సూర్య వెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించడం, చాలా సంతోషంగా ఉందని, ప్రభుత్వాలకు వారధిగా పత్రికలు నిలుస్తాయని, ఈ క్రమంలో సూర్య వెలుగు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ ఉండడం శుభ పరిణామం అన్నారు. ఈ పత్రిక దిన దినాభివృద్ధి చెందాలని ఆయన అకాంక్షించారు. అంతే కాకుండా పత్రిక రంగంలో నూతన ఒరవడిని సృష్టించి ప్రజలకు మేలు చేయాలన్నారు,సూర్య వెలుగు యాజమాన్యానికి, నంద్యాల జిల్లా రిపోర్టర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

### సూర్య వెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించిన

## పలు అధికారులు







**పామిడి జనవరి 03 సూర్య న్యూస్** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న టువంటి జాతీయ సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక 2025 నూతన క్యాలెండర్ ని పామిడి తాసిల్దార్ శ్రీధర్ మూర్తి పామిడి ఎంపీడీవో తేజస్నా పామిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ చేతులు మీదుగా క్యాలెండర్ ని ఆవిష్కరించారు అనంతరం పలు అధికారులు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాస్తున్నటు వంటి సూర్యవెలుగు జాతీయ తెలుగు దరపత్రిక అతి తక్కువ సమయంలోనే టు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ అందరి మనసు దోచుకున్నటువంటి సూర్య వెలుగు దినపత్రిక రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి సూర్య అంటేనే వెలుగు చాలామంది అవినీతి అధికారులు సూర్య జాతీయ వెలుగు దినపత్రిక చూస్తేనే చాలామందికి భయం ఎందుకంటే రోజు ఏదో ఒక మండలంలో అవినీతి బయటికి తీస్తూ ప్రజలకు అనుగుణంగా పని చేస్తున్నటువంటి ఈ దినపత్రిక రాబోయే రోజుల్లో అభివృద్ధి చెందడం ఖాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కత్రిమల ప్రభాకర్ చౌదరి పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ మస్తాన్ దాదు తదితరులు పాల్గొన్నారు.

### గతం లో మాదిరిగానే ఇంటి ఇంటికి...

## రేషన్ పంపిణీ జరగాలి

**ప్రతి ఇంటికి రేషన్ ఎండియు వెహికల్స్ ద్వారా అందజేయాలి**

**రేషన్ పంపిణీ లో అక్రమాలను అరికట్టాలి**

**ఆర్డీఓ కు వినతి పత్రం ఇచ్చిన వైఎస్సార్సీపీ నాయకులు**

**పులివెందుల జనవరి03 సూర్య న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటి ఇంటీ కి రేషన్ పంపిణీ కార్యక్రమం ను పులివెందుల



పట్టణంలో మరలా కొనసాగించేలా చర్యలు చేపట్టాలని వైయస్ఆర్సీపీ నాయకులు శుక్రవారం ఇంచార్జ్ ఆర్డీఓ చెన్నయ్య ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటి ఇంటీ కి రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రస్తుత ప్రభుత్వం కుడా కొనసాగించడం జరుగుతున్నదని అన్నారు. అయితే పులివెందుల పట్టణంలో మాత్రం నిబంధనలకు వ్యతిరేకంగా ఎండియు వెహికల్స్ ద్వారా రేషన్ పంపిణీ చేయకుండా వెహికల్స్ కు సంబంధించిన ఆపరేటర్లను కొంత మంది వ్యక్తులు బెదిరించి రేషన్ డీలర్ల ఇంటి దగ్గర ఎండియు వెహికల్ ఆపరేటర్లను తమ బయో మెట్రిక్ పరికరాలు ఉపయోగించి ప్రజలకు రేషన్ పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. దీని వలన ప్రజలకు రేషన్ పంపిణీ సజావుగా జరగకపోగా అనేక అక్రమాలకు నెలవుగా మారిందని దీని పై ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వినతులు మా దృష్టికి రావడం జరిగిందని అన్నారు. ఎండియు వెహికల్స్ కు స్టాక్ ఇవ్వకుండా ప్రభుత్వ నిబంధనలు తుంగలో త్రొక్కుతూ ప్రజా పంపిణీ వ్యవస్థకు ఆటంకం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటూ, గతంలో మాదిరిగా ఇంటి ఇంటికి రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆర్డీఓ ను కోరడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, నూర్ బాషా ప్రెసిడెంట్ రసూల్, జే సి యస్ ఇంఛార్జి లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్ లు మూలి మహేష్ రెడ్డి, కో అప్షన్ చంద్రమౌళి సంపత్, ఫకృద్ధిన్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వూరు మండల బీజేపీ అధ్యక్షురాలిగా దేగల సునీత

**కొవ్వూరు జనవరి 03 సూర్య న్యూస్ :** మండలం లో బీజేపీ మండల అధ్యక్షురాలిగా దేగల సునీతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గురు వారం మద్దూరు గ్రామంలో బీజేపీ మండల సమావేశం జరిగింది ఈ సమావేశంలో బీజేపీ మండల ఎన్నికల అధికారి తాడిమళ్ల విజయ వాణి సమక్షంలో ఎన్నిక నిర్వహించారు పార్టీ మండల అధ్యక్షురాలిగా దేగల సునీత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆమె ప్రకటించారు.



### 2025 జనవరి 5, 6, 7, 8 తేదీల్లో కాకినాడ నగరంలో....

## యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు జయప్రదం చేయండి

**కాకినాడ బ్యూరో జనవరి 03 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ లో అన్ని కేడర్లను కలుపుతూ సమైక్య ఆంధ్ర ఉండాలని 1974 ఆగస్టు 10 న స్థాపించబడిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యూటీఎఫ్) స్వర్ణోత్సవ మహాసభలు కాకినాడ నగరంలో పిఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్నాయని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. కాకినాడ జిల్లా యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం ద్వారానే సమాజంలో సమానత్వ భావన ను అభివృద్ధి చేయగలమని తెలిపారు. యుటిఎఫ్ స్థాపించిన 50 సంవత్సరాలలో ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ వికాసం కోసం కృషి చేసిందని ఎన్నో పోరాటాలను చేసి ఉపాధ్యాయుల సంక్షేమాన్ని పెంపొందించడానికి కృషి చేసిందని తెలిపారు. అప్రెంటిస్ విధానం రద్దు నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన కౌన్సిలింగ్ విధానం అమలు ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కేలు, నెలవారి ప్రమోషన్లు ,పిఆర్సిలు, డిఏలు సాధించుకోవడంలో యుటిఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. ఒకవైపు ప్రభుత్వ నిర్బంధం ఎదుర్కొంటూనే నిరంతరం పోరాటం చేయడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మి దాని కనుగుణంగా నికరంగా ఉపాధ్యాయుల పక్షాన ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవడం పక్షాన యుటిఎఫ్ నిలబడిందన్నారు. కులం ,మతం, భాషా, ప్రాంత,రంగు ,లింగ వివక్షత లేని సమసమాజం స్థాపన లక్ష్యంగా యుటిఎఫ్ పనిచేస్తుందని తెలిపారు. అప్పారి వెంకటస్వామి, మైనేని వెంకటరత్నం, దాచూరి రామిరెడ్డి లాంటి ఎందరో త్యాగధనులు నిర్మించిన ఈ సంఘం నేటికీ చెక్కు చెదరకుండా ఉండటానికి కారణం ప్రభుత్వ విద్యా రంగం చుట్టూ సమాజాన్ని మిళితం చేయడమేనని తెలియజేశారు. మా ధర్మం గొప్పదంటే మా ధర్మం గొప్పదనే పేరుతో చర్చలు నడుస్తున్న కాలంలో




ప్రస్తుతం ఏ ధర్మాన్ని పాటించాలో ఉపాధ్యాయులు తేల్చుకోవాలని తెలియజేశారు. 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన రాజ్యాంగ ధర్మాన్ని ఉపాధ్యాయులు పాటించాలని సమానత్వాన్ని, లౌకికత్వాన్ని విద్యార్థులకు నేర్పాలని తెలిపారు. అందుకని ఈ రాష్ట్ర మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం నినాదంగా ఈ మహాసభలు జరుగుతున్నాయని తెలియజేశారు. గత ప్రభుత్వం పాఠశాల విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేసిందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కొత్త ప్రభుత్వం పాఠశాల విద్యారంగం ప్రభుత్వ బాధ్యత గా తీసుకోవాలని తెలిపారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు జనవరి 5న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వేలాదిగా ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు కొమ్మోజు. శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యదర్శులు రెడ్డి. మోహన రావు, ఎన్. అరుణ కుమారి,ఎస్ కిషోర్ కుమార్, టి అన్నారాం మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తవుతుందని 12వ పిఆర్సి కమిషన్ ఇంతవరకు నియమించలేదని తెలిపారు. తక్షణం 12వ పిఆర్సి కమిషన్ చైర్మన్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు పనిభారం పెరిగిందని ఈ పని భారాన్ని తగ్గించాలని ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రముఖ నాయకులు హాజరవుతారని, విద్యారంగం మీద వారి యొక్క అభిప్రా యాలు తెలియజేస్తారని తెలిపారు. సాంస్కృతిక సదస్సు, మహిళా సదస్సు, ఉద్యమ సదస్సుల్ని రెండు రోజులపాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే గత మూడు సంవత్సరాలుగా యుటిఎఫ్ నడక మీద అది చేసిన పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తులో ప్రభుత్వ విచారంగాన్ని కాపాడుకోవడం కోసం చేయవలసిన కర్తవ్యాలను ఉపాధ్యాయుల విద్యార్థుల హక్కుల్ని కాపాడడం కోసం చేయాల్సిన పోరాటాలను రూపొందించు కుంటామని తెలియజేశారు. ఈ విద్యా సదస్సులో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, వివిధ శాఖల రాష్ట్ర మంత్రులు , జిల్లాలో శాసన సభ్యులు, విద్యారంగ శ్రేయోభిలాషులు, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలు విజయవంతంలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవివి నాగేశ్వరరావు, టి.రవి చక్రవర్తి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. టీవీ సుబ్బారావు, తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, కాకినాడ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎంవి సాయిరాం, జిల్లా కార్యదర్శులు సిహెచ్. సూరిబాబు, టి. సీతారాం, బి. నూకరాజు, వివి రమణ, ఎన్. గోవిందరాజులు, ఆర్. జయప్రకాష్, పి. రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# వైఎస్సార్సీపీ అభివృద్ధి కి కృషి చేస్తాం

**జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ని కలసి కృతజ్ఞతలు తెలిపిన వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి**



**గుంతకల్లు జనవరి 03 సూర్య న్యూస్ :** జిల్లాలో పార్టీ ఐటీ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని తనను కలిసిన నాయకులకు అనంత సూచించారు. ఈ సందర్భంగా ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వ అసమర్థ పాలనపై మా పోరాటం కొనసాగుతుంది అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి అరునెలలలోనే లక్షా ఇరవై కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రం పై పెనుభారం మోపింది అన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తాం అని ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తకుండా నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారు అన్నారు. ఇప్పటికే వాలంటీర్లను ప్రభుత్వ మద్యం దుకాణం లో పనిచేసే వాళ్లకు ఆశలు చెప్పి హామీలు ఇచ్చి ఎన్నికలు ఐపోతూనే పక్కనపెట్టారు అన్నారు. జిల్లా సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తాం అన్నారు. తనపై నమ్మకం ఉంచినందుకు పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ నాయకులు శ్రావణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ శంఖారావానికి...
# మద్దతుగా భారీ ర్యాలీ




**వేంపల్లి జనవరి 03 సూర్య న్యూస్:** వేంపల్లిలో హిందూ శంఖారావానికి మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు. జనవరి 5వ తేదీన విజయవాడలో జరుగు హైందవ శంఖారావం ర్యాలీకి మద్దతుగా పులివెందుల నియోజకవర్గం వేంపల్లిలో భారీ ర్యాలీ నిర్వహించారు. వేంపల్లి పురవీధుల్లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈ భారీ ర్యాలీ నిర్వహించడం విశేషం. ముఖ్యంగాపిల్లల ఆటపాటలతో వేంపల్లి పురవీధుల గుండా జరుగుతున్న ర్యాలీ అందర్నీ ఆకట్టుకుంది. ర్యాలీలో భారీగా హిందూ బంధువులు, బజరంగ్దళ్, విహెచ్పి ,బిజెపి కార్యకర్తలు, హిందూ అభిమానులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారానికి
# మండలి బుద్ధ ప్రసాద్ ఎంపిక

**ఈ నెల 23న అనపర్తిలో పురస్కారం అందుకోనున్న బుద్ధప్రసాద్**

**రంగరాజన్, రాధా మనోహర్ దాస్, నాగినేని కన్నయ్య నాయుడులకూ పురస్కారాలు**

**పురస్కార గ్రహీతల్లో ఆధ్యాత్మిక, రాజకీయ, నీటిపారుదల రంగ ప్రముఖులు**





**కృష్ణా బ్యూరో జనవరి 03సూర్య న్యూస్ :** అనపర్తి స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని వివిధ రంగాల్లో సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్న ఆదర్శప్రాయులను స్వామి వివేకానంద పురస్కారాలకు ఎంపిక చేసినట్లు రామకృష్ణ మిషన్ సభ్యుడు ఎం. దుర్గాప్రసాద్ తెలిపారు. అనపర్తి శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏటా అందించే స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారం- 2025 కు ఆంధ్రప్రదేశ్ శాసన సభ పూర్వ ఉపసభాపతి, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ మండలి బుద్ధప్రసాద్, చిలుకూరు శ్రీ బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ సి.యస్. రంగరాజన్, ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల శాఖ సలహాదారు, బ్యారేజీల నిపుణులు శ్రీ నాగినేని కన్నయ్య నాయుడు, స్వామి వివేకానంద ఎక్స్ లెన్స్ అవార్డ్ - 2025 కు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, గౌడీయ సంప్రదాయకులు రాధా మనోహర్ దాస్ ప్రభూజీలను ఎంపిక చేశామని వివరించారు. ఈ నెల 23న అనపర్తి (దుప్పలపూడి) ఆర్.వి.ఆర్. కన్వెన్షన్లో శ్రీ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగే స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డిల చేతుల మీదుగా పురస్కార గ్రహీతలకు నగదు, ప్రశంసా పత్రం, జ్ఞాపికలతో సత్కరిస్తామని, ఈ కార్యక్రమంలో జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు, సీబీఐ పూర్వ ఉన్నతాధికారి, స్వామి వివేకానంద ఎక్స్ లెన్స్ అవార్డు గ్రహీత వి.వి. లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని దుర్గాప్రసాద్ తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన
# ఎస్టీ కమిషన్ సభ్యులు

**అంత్యక్రియల నిమిత్తం 50000 నగదు గిరిజన, పోలీస్ శాఖలు**

**మచిలీపట్నం జనవరి 03సూర్య న్యూస్ :** గత రోజు పోలీస్ సెలక్షన్ ఈవెంట్స్ లో 1600 మీటర్ల పరుగులు పందెం లో అస్వస్థకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన



ధారావత్ చంద్రశేఖర్ (25) భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ దారావత్ చంద్రశేఖర్ మరణం ద్రుగ్భాంతి నీ కలిగించిందని, ఆయన లేకపోవడం కుటుంబ సభ్యులకు తీరని లోటు అని అన్నారు. చిన్నతనం నుండి కష్టపడి చదివి పోలీసు ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో దురదృష్టవశాత్తు మరణించడం బాధాకరమని అన్నారు. కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ తరపున 25వేల రూపాయలు నగదు, గిరిజన సంక్షేమ శాఖ తరపున 25వేల రూపాయలు నగదు మొత్తం 50000 అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకి అందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ తరపున నగర డిఎస్పి అబ్దుల్ సుభాన్, చిలకలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ నబి ,రూరల్ సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, చిలకలపూడి సబ్ ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో గాయపడి కాకినాడ మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిర్లంపూడి కానిస్టేబుల్ ఆర్ లోవరాజు ను
# పరామర్శించిన కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**ప్రాణాలకు తెగించి విధి నిర్వహణ చేసిన కానిస్టేబుల్ లోవరాజును అభినందించిన కాకినాడ జిల్లా ఎస్పీ**





**కాకినాడ బ్యూరో జనవరి 03సూర్య న్యూస్** కానిస్టేబుల్ పై దుర్మార్గంగా కారు నడిపి హత్యాయత్నం చేయ బోయిన ముద్దాయి పైన అతనితోపాటు గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న మరో ముగ్గురుని నిన్న అరెస్టు చేయటం జరిగింది. ఈరోజు న్యాయస్థానం ముందు ప్రవేశ పెట్టనున్నాము. ముద్దాయిలు 4 ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు. ది. 31.12.2024 వ తేది అర్ధరాత్రి జగ్గంపేట సిఐ కిర్లంపూడి ఎస్సైలు తమ సిబ్బందితో కిర్లంపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ హెచ్ 16 పై కృష్ణవరం గ్రామంలోని టోల్ ప్లాజా వద్ద గంజాయి స్మగ్లర్లు గంజాయి రవాణా చేస్తున్నారనే సమాచారం పై వాహనములు తనిఖీ చేయుచుండగా కారు నడుపుతున్న వ్యక్తి కారును ఆపినట్లుగా ఆపి వేగముగా కానిస్టేబుల్ లోవరాజును గుద్దుకొని వెళ్లిపోవడం జరిగినది. ఈ సంఘటనలో పి సి లోవరాజుకు తల పైన నడుముపైన,గాయములు అయినవి. అతనిని వెంటనే జగ్గంపేట ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేయించి తదుపరి చికిత్స నిమిత్తం కాకినాడలోని మెడికవర్ ఆసుపత్రి నందు చేర్చడం జరిగినది. మెడికవర్ హాస్పిటల్లో లోవరాజు కుడిచెవికి తగిలిన గాయానికి ప్లాస్టిక్ సర్జరీ చేయించడం జరిగింది. వెన్నుముకకు సంబంధించిన వైద్యము జరుగుచున్నది. కాకినాడ జిల్లా ఎస్పీ గాయపడిన లోవరాజును పరామర్శించడం జరిగినది. పి సి లోవరాజు భార్య, కుటుంబ సభ్యులకు ఎస్పీ ధైర్యం చెప్పి అతని వైద్యానికి అయ్యే ఖర్చు అంతా పోలీస్ శాఖ భరిస్తుందని ధైర్యంగా ఉండాలని తెలిపారు. లోవరాజు ధైర్యంతో ప్రాణాలకు తెగించి చేసిన విధి నిర్వహణ సాహసోపేతమైనదని పోలీస్ శాఖ ప్రభుత్వం అతనికి బాసటగా ఉంటుందని అత్యుత్తమ వైద్యం అందిస్తుందని పోలీస్ శాఖ ద్వారా అతని కుటుంబాన్ని ఆదుకుం టామని తెలియజేశారు. ధైర్య సాహ సాలతో ప్రాణాలను కూడా లెక్కచేయ కుండా కానిస్టేబుల్ లోవరాజుకు వైద్య చికిత్స చేయుచున్న న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీ చందు, క్రిటికల్ కేర్ డాక్టర్ జగదీష్ మరియు మెడికవర్ ఆసుపత్రి సీఈవో శ్రీ ఎం. సుధాకర్ రావు లను కలిసి లోవరాజు ఆరోగ్యంపై వివరాలు అడిగి తెలుసుకున్నా రు. ఈ సంఘటనపై కారు నడిపిన వ్యక్తి పైన గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న మరో ముగ్గురు వ్యక్తుల పైన హత్యయత్నం గంజాయిస్ స్మగ్లింగ్ కేసులు నమోదు చేసి నిన్న మధ్యాహ్నం అరెస్ట్ చేసినట్లుగా ముద్దాయిలను కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

## నిబంధనలకు విరుద్ధంగా...
# రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు..!

**పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రియల్ ఎస్టేట్ వెంచర్లు...!**

**చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు..!**



**పామిడి జనవరి 03 సూర్య న్యూస్ :** ఈ మధ్యకాలంలో చాలామంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు నిబ్బందులకు విరుద్ధంగా ప్లాట్లు వేస్తూ ప్రజల సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు పామిడి మండలం వంక రాజు కాలువ గ్రామ సమీపాన ఏకంగా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుడు నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు వేసి వ్యాపారాలు చేస్తున్న ఆ గ్రామ సెక్రెటరీ గాని సంబంధిత అధికారులు గానీ చూసి చూడనట్లు వ్యవహరించడం పై పల అనుమానాలకు తావిస్తోంది ఎక్కడైనా ప్లాట్లు వేస్తే పంచాయతీ అప్రూవల్ కోసం పది సెంట్లు దేవాలయం కోసం పది సెంట్లు వదిలేయడమే గాక అప్రూవల్ కోసం పంచాయతీ సెక్రెటరీ పై అధికారులు జోక్యం చేసుకుని నిబంధనలకు సరిగ్గా ఉన్నాయా లేదా అని చూసుకున్న తర్వాతే ప్లాట్లు వేయడానికి అనుమతిస్తారు ఇక్కడ మాత్రం ఏకంగా ఎవరిని అడగాలి అంతా నా ఇష్టం అనేటట్లు ఆ వ్యాపారవేత్త ప్లాట్లు నెంబర్రాలు నాటి నెంబర్లు కూడా వేశాడు ఎవరైనా అడిగితే నాకేం సంబంధం ఎవరికి ఇచ్చే మామూలు వారికి ఇచ్చాం మమ్మల్ని ఎవరు అడగడానికి అని ఇది రౌడీల వివరిస్తున్నాను ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజలకు అన్ని రకాల కరెక్టుగా ఉండి వ్యాపారం చేయించేలా చూడాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

## 6మున్సిపాలిటీల అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్
# సమీక్ష సమావేశం



**కొవ్వూరు జనవరి 03 సూర్య న్యూస్ :** ప్రజలు సకాలంలో మున్సిపాలిటీ పన్నులు చెల్లించినట్లయితే మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడుస్తుందని రీజనల్ డైరెక్టర్ కామ్ అప్పిలేట్ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు అన్నారు శుక్రవారం కొవ్వూరులో లీటరరీ క్లబ్ లో కోనసీమ తూర్పుగోదావరి జిల్లాలలోని ఆరు మున్సిపాలిటీల అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో 6 మున్సిపాలిటీల మునిసిపల్ కమిషనర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్ధులు అందరూ...
# ఉత్తీర్ణులు అవ్వాలి: జోడాల







**తాళ్ళపూడి జనవరి 03 సూర్య న్యూస్ :** తహసీల్దార్ కార్యాలయపు సహాయ గణాంక అధికారి జోడాల వెంకట్ మరియు వారి శ్రీమతి రమాదేవి దంపతులు తన జీతం లో కొంత భాగం సామాజిక సేవలకు వినియోగిస్తూ తమ ఆనందాన్ని ప్రభుత్వ స్కూల్ పిల్లలతో పంచుకుంటూ అంటారు ఈ సంవత్సరం 10 వ తరగతి పిల్లలకు మోడల్ పేపర్స్ అందించారు మరియు ప్రతీ హై స్కూల్ కి 3 పుస్తకాలు చొప్పున టీచర్ కాపీలు అందించుట జరిగినది హెడ్ మాస్టర్ జోడాల వెంకట్ కి ధన్యవాదములు తెలియజేశారు ప్రధానోపాధ్యాయులు తాళ్లపూడి సుబ్బలక్ష్మి, గజ్జరం మోహన్, అన్నదేవరపేట అర్జునుడు, వేగేశ్వరపురం బాలమణి, మలకపల్లి వాసవి, పెద్దేవం నాగేంద్రలుమాట్లాడుతూ వెంకట్ జోడాల ను అభినందించారు .

## రెవెన్యూ సదస్సులతో...
# భూ వివాదాలు కొలిక్కి..

**కొవ్వూరు జనవరి 03 సూర్య న్యూస్ :** గ్రామాల్లో వ్యవసాయ భూముల వివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు వేదికగా మారాయని కొవ్వూరు తహశీల్దార్ దుర్గాప్రసాద్





అన్నారు కొవ్వూరు మండలం వేములూరు గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూముల సర్వేలలో లోటుపాట్లు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, అడంగల్లు, 1బీలు వంటి పలు అంశాలపై ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను తహశీల్దార్ స్వీకరించారు ఈ సదస్సులలో ఫిర్యాదులు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు .

# ఆడబిడ్డ కష్టం విని ఆధారం చూపి ఆసరా అయ్యారు

**సొంత నిధులతో షాపు పెట్టించి జీవనోపాధి చూపిన పవన్ కళ్యాణ్**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 03 సూర్య న్యూస్** విజయవాడ న్యూ రాజరాజేశ్వరీపేటలో రైస్ షాపు ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను కష్టంలో ఉన్నామని ఎవరు తలుపు తట్టినా తక్షణం స్పందించి వారి కష్టం తీర్చే నాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతిలో అధికారం లేని సమయంలో కూడా ఆయన ఎముకలేని చెయ్యి ఎంతో మందికి సాయం చేసింది. కూటమి భాగస్వామిగా అధికారం చేపట్టిన తర్వాత పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద జనం సమస్యలు వినేందుకు జనవాణి విభాగాన్ని ఏర్పాటు చేసి నిత్యం ఎంతో మంది సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఆ క్రమంలో విజయవాడ న్యూ రాజరాజేశ్వరీపేటకు చెందిన చీకట్ల కరుణ అనే మహిళ తన కష్టం చెప్పుకునేందుకు మంగళగిరి కేంద్ర కార్యాలయం వద్ద జనవాణిని ఆశ్రయించారు. అదే రోజు ప్రజల నుంచి పవన్ కళ్యాణ్ నేరుగా వినతులు స్వీకరించగా కరుణ తన పరిస్థితిని ఆయనకు వివరించారు. భర్త తాగుడుకు బానిస అయిన కారణంగా కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని, ఏదైనా స్వయం ఉపాధి మార్గం చూపి జీవనాధారం కల్పించాలని కన్నీటిపర్యంతం అవుతూ వేడుకున్నారు. ఆమె కష్టం విని పవన్ కళ్యాణ్ కరిగిపోయారు. ఉన్న చోటే ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ రోజు ఇచ్చిన హామీ నిలబెట్టుకుని ఔదార్యం చాటుకున్నారు. న్యూ రాజరాజేశ్వరీపేట మెయిన్ రోడ్డులో ఓ షాపు అద్దెకు తీసుకుని, రూ. లక్ష సొంత నిధులతో బియ్యం, కూరగాయల దుకాణం పెట్టించారు. ఆ



మహిళ కష్టం తీర్చి జీవనోపాధి కల్పించారు. శుక్రవారం ఉపముఖ్యమంత్రి వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ బియ్యం మరియు కూరగాయల దుకాణాన్ని జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను చేతుల మీదుగా ప్రారంభించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్, పార్టీ నాయకులు దాసరి సత్యనారాయణ, గిరికిపాటి శివశంకర్, కొప్పినీడి సూర్యనారాయణమూర్తి తదితరులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ దుకాణం ఏర్పాటు ప్రక్రియ మొత్తం దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ, పార్టీ నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు. అన్నా అని తలుపుతట్టిన వెంటనే స్పందించారు అన్నా సమస్య వచ్చింది అని తలుపు తట్టిన వెంటనే స్పందించి తనకు జీవనోపాధి కల్పించిన పవన్ కళ్యాణ్ కి జీవితకాలం రుణపడి ఉంటామని ఈ సందర్భంగా కరుణ తెలిపారు. జనవాణిలో శ్రీ పవన్ కళ్యాణ్ కి నేరుగా సమస్య చెప్పుకుంటే ఆయన తక్షణం స్పందించారు. స్థానిక పార్టీ నాయకులను నా వద్దకు పంపి, ఇక్కడ ఉపాధి మార్గాలను పరిశీలించారు. పవన్ కళ్యాణ్ సొంత డబ్బు ఇచ్చి షాపు పెట్టించారు. నా కాళ్ల మీద నేను నిలబడే అవకాశం కల్పించారంటూ ఆనందం వ్యక్తం చేశారు. జనవాణి జనసేన భరోసా అంటూ బాధ్యతగల ప్రతిపక్షంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన పవన్ కళ్యాణ్ అధికారం చేపట్టిన నాటి నుంచి పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద అదే జనవాణి పేరిట గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశారు. నిత్యం ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించి, వాటికి పరిష్కారం చూపుతున్నారు. జనవాణి కార్యక్రమం ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతో మంది కష్టాలు తీరుస్తోంది. శ్రీమతి కరుణ లాంటి వారికి ఉపాధి మార్గాలు చూపుతూ ప్రత్యక్షంగా సాయం చేస్తుండగా, ప్రభుత్వ కార్యాలయాల్లో ఏళ్ల తరబడి పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి పరోక్షంగా భరోసా కల్పిస్తుందని ఉదయభాను తెలిపారు.

సూర్య



# ఎన్నడూ లేని విధంగా సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించాలి

**సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలకు త్వరిగతిన సర్వం సిద్ధం చేయండి**

**అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం జనవరి 03 సూర్య న్యూస్ :** సంక్రాంతి పండుగ ఆటల పోటీలు నిర్వహించాలని సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పడవ,ఈత తదితర పోటీలకు





త్వరిగతిన సర్వం సిద్ధం చేయాలని అధికారులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశించారు. ఆత్రేయపురం మండలం లొల్ల లాకుల వద్ద పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయుకులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ముందుగా నిర్వహించనున్న ట్రోఫీ పోటీల సమయం దగ్గర పడుతుండటంతో అధికారులు పనులు పూర్తి చేయాలని సూచించారు.పోటీలలో పాల్గొనే వారికి వసతుల ఏర్పాటు,అలాగే సందర్శనకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేసి ఈ గోదావరి ట్రోఫీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. అనంతరం ఆత్రేయపురం వంతెన వద్ద పోటీలు నిర్వహించే ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, మండల తహసిల్దార్ టి రాజేశ్వరరావు, మండలం ఎంపీడీవో వెంకట రామన్, ఎంఈఓ వరప్రసాద్,ముళ్లపూడి భాస్కరరావు,చవల జగన్నాథం,సర్పంచులు కూటమి నాయకులు కార్యకర్తలు, ఆర్ అండ్ బి, జైఈ మణికుమార్,డీ ఈ రాజేంద్రప్రసాద్,ఇరిగేషన్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్, సమత అధికారులు పాల్గొన్నారు.

# రవీంద్ర పబ్లిక్ స్కూల్లో ఘనంగా... మహిళ ఉపాధ్యాయ దినోత్సవం



**అశ్వాపురం జనవరి 03 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్లో శుక్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ను ఘనంగా నిర్వహించినారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలయేసి నివాళులర్పించారు అనంతరం ఉపాధ్యాయినులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు కుసుమ, శిరీష, మమత పాల్గొన్నారు.

# మంత్రులు అచ్చెన్నాయుడు, రవీంద్రలకు... ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట జనవరి 03సూర్య న్యూస్ :** ముమ్మిడివరం నియోజకవర్గంలో చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు,






కొల్లు రవీంద్ర లకు కొత్తపేట కాపు కల్యాణ మండపం వద్ద స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘన స్వాగతం పలికి దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయణ రెడ్డీ, చిలువూరి సతీష్ రాజు,కంఠంశెట్టి శ్రీనివాస్,బూసి జయలక్ష్మి భాస్కరరావు, ధరణాల రామకృష్ణ, ముత్యాల బాబ్జి,వీళ్ళ మారుతీ, బీర ఇస్సాక్, వాసంశెట్టి సత్యనారాయణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాల జన సమితి అధ్యక్షులుచెట్టి సురేష్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**అశ్వాపురం జనవరి 03 సూర్య న్యూస్:** మండలం కేంద్రంలోని కాల్వ బజార్లో మాల జన సమితి పినపాక నియోజకవర్గం అధ్యక్షులుచెట్టి సురేష్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళలందరికీ ఆదర్శనీయమని, భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయులు అని, గొప్ప రచయిత్రని, గొప్ప సంఘసంస్కర్త కర్తని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో రావుల రాధ, జూపల్లి సుశీల, భద్రమ్మ, జూపల్లి ధ్రువ కుమార్, యానోశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అశ్వాపురం డిసెంబర్0 3 సూర్య న్యూస్ :** మండలం లో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఎంపీడీవోల సంఘం అధ్యక్షులు టి శ్రీనివాసరావు నీ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో గాండ్ల సురేష్,కళ్యాణ్,పాల్వంచ శ్రీను, బొజ్జ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**గుంతకల్లు జనవరి 03 సూర్య న్యూస్ :** గుంతకల్లు ఎస్ కే పి .ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), నందు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు,సామాజిక సంక్షేమ కార్యకర్త, మరియు మహిళా విద్య ఉద్యమ నాయకురాలు సావిత్రిభాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎ. లక్ష్మయ్య సావిత్రిభాయి పూలే జీవిత విశేషాలను, మహిళా విద్యకు ఆమె చేసిన ఎనలేని సేవలను, కుల వివక్షకు వ్యతిరేకంగా మహిళా సమానత్వ సాధనకై చేసిన ఉద్యమాన్ని విద్యార్థినీ విద్యార్థులకు చక్కగా వివరించారు.సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను వివరిస్తూ ఆమె జనవరి 03, 1831న మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నైగావ్ గ్రామంలో జన్మించారని, 9 ఏండ్ల వయసులో 12 ఏళ్ల జ్యోతి రావు పూలే తో వివాహం అయ్యే నాటికి సావిత్రిభాయి పూలే నిరక్షరాస్యురాలని ,అయితే జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో విద్యను అభ్యసించి ఉపాధ్యాయ శిక్షణ పొంది అహ్మద్ నగర్ లోని పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం ప్రారంభించారని ,అతి చిన్న వయసులోనే 1848 లో భారత దేశంలో బాలికల కోసం మొదటి పాఠశాలను పూణేలో ప్రారంభించి స్త్రీ విద్యకు శ్రీకారం చుట్టారని బాలికల విద్య నిషిద్ధంగా పరిగణింపబడుతున్న సమయంలోనే అనేక






సవాళ్లను ఉన్నత వర్గాల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొన్నారని అయినా తన కర్తవ్యాన్ని కొనసాగించి భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పేరు గడించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జంతుశాస్త్ర విభాగం అధిపతి ,IQAC కోఆర్డినేటర్ బి.జమీల బీబీ మాట్లాడుతూ.... బాలికల విద్య నిషిద్ధంగా ఉన్న ఆనాటి సమాజానికి ఎదురొడ్డి ,తాను విద్యావంతురాలై తన తోటి మహిళలను విద్యావంతులుగా చేయడానికి, మూఢనమ్మకాలను, కుల వివక్ష నిర్మూలించడానికి, సతీసహగమనం వంటి క్రూరమైన పద్ధతులను నిర్మూలించడానికి విశేష కృషి చేసిన విద్యావేత్త, కవయిత్రి, సంఘసంస్కర్త సావిత్రిభాయి పూలే అని కొనియాడారు. అలాగే చరిత్ర విభాగం ఇన్చార్జ్ డాక్టర్ గోపి నాయక్ మాట్లాడుతూ మహిళా శక్తిని కొనియాడారు.స్త్రీ విద్య ఆవశ్యకతను, సమాజంలో స్త్రీ విద్య కు, సావిత్రిభాయి పూలే ఆద్యురాలని, ప్రతి మహిళ శక్తి సంపన్నురాలని, విద్యార్థులు సావిత్రిభాయి పూలేని ఆదర్శంగా తీసుకొని కుల, మత ,లింగ బేధం లేకుండా ప్రతి వ్యక్తికి విద్య మరియు అవకాశాలు అందుబాటులో ఉండే సమగ్ర సమాజం కోసం కృషి చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు ఎస్.పావని, అరుణ, ఎస్.చైతన్య, ఎం. వనజ, వై.వనజ సావిత్రి బాయి పూలే గురించి ప్రసంగించారు. అలాగే విద్యార్థులు ఈ సందర్భంగా చేసిన ప్రసంగాలు అందరి ప్రశంసలు అందుకున్నాయి.ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు కళాశాలకు చేసిన సేవలను గౌరవిస్తూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య మహిళా అధ్యాపకులు అందరిని శాలువాలతో, బహుమతులతో సత్కరించారు. చివరిలో జిసి జిటిపి క్యాలెండర్ ఆవిష్కరించి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# లైంగిక వేధింపులు చేసిన లెక్చరర్‌పై... చర్యలు తీసుకోవాలి

**- SDPI ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాష**

**ఎమ్మిగనూరు టౌన్ జనవరి 3 సూర్య న్యూస్ :** మండలం పరిధిలోని బనివాసి ఏపీఆర్జేసీ గురుకుల కళాశాలలో విద్యార్థులను లైంగిక వేధింపులు చేసినటు వంటి లెక్చరర్ పై లైంగిక తక్షణమే చర్యలు తీసుకోవాలని SDPI ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాష డిమాండ్ చేశారు. గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ కళాశాలలో పురుష లెక్చర్లను తొలగించి వెంటనే మహిళ లెక్చరర్ లను నియమించాలని కోరారు. గురుకులలో చదువుతున్న మహిళలు విద్యార్థినీలకు రక్షణ కరువు కావడంతో విద్యార్థులందరూ రోడ్డెక్కి దుస్థితికి కూటమి ప్రభుత్వంలో చేటు చేసుకోవడం దారుణం అన్నారు. ఏపీఆర్జేసీ గురుకుల కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిని అదే కళాశాలలో ఉన్న లైబ్రరీ మద్దిలేటి లైంగిక వేధింపులు చేశాడని విద్యార్థినిలు చెప్పడం చాలా బాధ కలిగించిందని అన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ప్రత్యేక దృష్టి పెట్టామన్న సీఎం డిప్యూటీ సీఎం దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి కళాశాలలో లైంగిక వేధింపులు పాల్పడుతున్న లెక్షరర్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# హైందవ సంస్కృతి పరిరక్షించబడినపుడే విశ్వశాంతి వర్ధిల్లుతుంది

**: డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**మిడుతూరు జనవరి 03సూర్య న్యూస్ :** నిత్యం సర్వేజనా సుఖినోభవంతు అనే ద్యేయవాక్యం కలిగిన హైందవ సంస్కృతి పరిరక్షించబడినపుడే విశ్వశాంతి వర్ధిల్లుతుందని





తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. సకల ప్రాణుల పట్ల దయకలిగి ఉండాలని, దైవం దృష్టిలో అన్ని ప్రాణులు సమానమేనని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా,మిడుతూరు మండలం, మాసాపేటలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధార్మిక సభా కార్యక్రమంలో వారు ప్రసంగించారు. మూడు రోజులపాటు తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో మిడుతూరు జెడ్పీటీసీ సభ్యులు పర్వతరెడ్డి యుగంధర్ రెడ్డి, గ్రామ పెద్దలు వంగూరు రఘునాథ రెడ్డి, కాల్వ రాధాకృష్ణ , పర్వత రెడ్డి శేఖర్ రెడ్డి, పరమేశ్వర రెడ్డి, ప్రతాప్ రెడ్డి, అమరనాథ్ రెడ్డి, చంద్రారెడ్డి, పి.జనార్ధన రెడ్డి, వంగూరు రామసుబ్బారెడ్డి, వి వెంకట రెడ్డి, వి.పెద్ద వెంకటరామిరెడ్డి, వి.రఘునాథ్ రెడ్డి, బాబురెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివశంకర్ రెడ్డి,కమతం జ్యోతి, సాయి వరరత్నంతో పాటు స్థానిక భజన మండలి సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చిన్నారులకు అందించే... పౌష్టికాహారంపై అవగాహన


**జగ్గయ్యపేట జనవరి 03 సూర్య న్యూస్ :** చిల్లకల్లు ఐసిడిఎస్ అధికారిణి లక్ష్మి భార్గవి ఆదేశాలు మేరకు సూపర్ వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో శుక్రవారం కొణకంచి అంగన్వాడి కేంద్రంలో చిన్నారులు సమీర్, మేదాన్ష్ లకి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శిశువులకు,చిన్నారులకు ఇవ్వాల్సిన ఆహారంపై తల్లులకు అవగాహన కల్పించారు.



ఆరు నెలలు దాటిన తర్వాత తల్లి పాలు కొనసాగిస్తూ తేలికగా జీర్ణమయ్యే ద్రవ, గుజ్జు పదార్థములను పెట్టాలని సంవత్సరము నిండే సరికి పెద్ద వారు తినే ఆహారం తినేటట్లు అలవాటు చేయాలని ఈ వయస్సు లో పిల్లలకి నాలుక పై రుచి మొగ్గలు పెరుగు తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మి,,లక్ష్మి కుమారి, నారాయణమ్మ,నాగరాజ కుమారి, ఆయా జానకి గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# మానవతా సంస్థ ఆధ్వర్యంలో నేత్రదానం

**కర్నూలు జనవరి 03సూర్య న్యూస్** స్థానిక వెంకటరమణ కాలనీ నందు మత్స్య శాఖ మాజీ రీజనల్ డైరెక్టర్ నాగలింగా రెడ్డి పరమపదించారు, వీరి కుమార్తెలు, డాక్టర్ సి హెచ్. లతా



రెడియాలజిస్ట్, ఆర్ అండ్ బి డివిజనల్ ఇంజనీర్ సుజాత , కుమారుడు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సిహెచ్. శ్రీనివాస రెడ్డిలకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ గోనూరు యుగంధర్ శెట్టి నేత్ర దానం గురించి వారి కుటుంబ సభ్యులకు వివరించడం జరిగింది. వెంటనే కుటుంబ సభ్యులు అంగీకరించి రెడ్ క్రాస్ సంస్థకు తెలపగా వారు వెంటనే వచ్చేసి రెండు నేత్రాలను తీసుకోవడం జరిగింది. ఐ డొనేషన్ అంటే కన్ను గుడ్డు తీస్తారు అనుకున్నారు, కేవలం తెల్ల పొరను మాత్రమే తీస్తారు, అక్కడికి వచ్చిన వారంతా ఆశ్చర్యపోయారు. ఇలా అయితే మా ఊర్లో మా వీధిలో మేము కూడా వారి కుటుంబ సభ్యులు చెప్పి నేత్రాలను ఇప్పిస్తామని చెప్పడం జరిగింది. మరణించిన వారు నేత్ర దానము చేస్తే ఇద్దరికీ చూపు వస్తుందని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కెజి గోవిందరెడ్డి మాట్లాడుతూ కేవలము మూడు నెలలో నలుగురిచే నేత్రదానము మానవాత వారు చేయించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు శోభన్ బాబు, జిల్లా కన్వీనర్ మనోహర్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ తిరుపతి సాయి, కార్యదర్శి నాగేల్ల హరికిషన్, మెంబర్షిప్ డెవలప్మెంట్ చైర్మన్ పోలేపల్లి శేషయ్య, జగదీష్, ఆనంద్, రాష్ట్ర అవోపా చీఫ్ కన్వీనర్ నాగేశ్వరరావు, ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ఆదోని మున్సిపల్ చరిత్రలో మైనార్టీకి చైర్మన్ పదవి ఎక్కడ..!

**ఓట్లు జనాభా 50% మావె మరి పదవులు ఎక్కడ..!...మైనార్టీలకు ఓట్లు వరకే పరిమితమా.. పదవులకు అర్హత లేదా..!**

**ఆదోని జనవరి 03 సూర్య న్యూస్ :** ఆదోని మున్సిపల్ పరిధిలో ఉన్న రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆదోని మున్సిపల్ చైర్మన్ పదవిని మైనార్టీ వర్గానికి రిజర్వ్ చేయాలని ఆదోని ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది . ముస్లిం జే. ఏ. సి. కన్వీనర్ నూర్ అహ్మద్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఈ తీర్మానాన్ని జే.ఏ.సి. లోని సభ్యులందరూ నాయకులు ముక్తకంఠంతో ఏకీభవించారు. ఆదోని మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని బీసీ మైనార్టీ వర్గానికి రిజర్వ్ చేయడం శుభ పరిణామం. అయినా దీనిని ఆదోని ముస్లిం జే.ఏ.సీ. స్వాగతిస్తున్నది. కానీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి స్థానిక మైనారిటీ ప్రజలకు ప్రయోజనం లేనిది , ఈ పదవి ప్రజలకు ఏమాత్రం ఉపయకరమైన లేదని మైనారిటీలకు అత్యధికంగా సేవ చేయడానికి మరియు మైనారిటీ ప్రజల జీవితాల్లో మార్పు తేవడానికి దోహదపడే ఆదోని మున్సిపల్ చైర్మన్ పదవిని మైనారిటీ వర్గానికి రిజర్వ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని డిమాండ్ చేస్తున్నాము అని ఆదోని మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 50% ప్రజలు ముస్లింలే. కానీ ఇంతవరకు మున్సిపల్ చైర్మన్గా ఒక్క ముస్లిం



కాకపోవడం చాలా బాధాకరం అని ఈ లోటును ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం భర్తీ చేస్తుందని ముస్లిం జే.ఏ.సీ. ఆశాభావంతో ఉన్నది అని ముస్లిం మైనారిటీలకు నేరుగా ప్రజాసేవలో భాగస్వామ్యం పొందే విధంగా రిజర్వేషన్ కల్పించిన చంద్రబాబు కి ఆదోని ముస్లిం జేఏసీ తరపున మైనారిటీ ప్రజానీకం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు సలాం చేస్తున్నాము. ఖచ్చితంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆదోని మున్సిపల్ చైర్మన్ పదవిని మైనారిటీ వర్గానికి రిజర్వ్ చేయాలని మరొక్కసారి ఆదోని ముస్లిం జేఏసీ తరపున గౌరవనీయులైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాము అని ఈ కార్యక్రమంలో ఆదోని ముస్లిం జే.ఏ.సీ. కన్వీనర్ నూర్ అహ్మద్ తమ ఆశాభావను వ్యక్తపరిచారు.కోకన్వీనర్ ఎం.డి.నూర్, ఎం హెచ్ పి ఎస్ నాయకులు సయ్యద్ వసీమ్ సాహెబ్ ఖాద్రి, ఎం.ఐ.ఎం. నాయకులు జునైద్, నాసిర్, హెచ్ఆర్ఎఫ్ నాయకులు ఖాదర్ బాషా, ఎస్ డి పి ఐ నాయకులు నాసిర్, సద్దాం హుస్సేన్, న్యాయవాది మహమ్మద్ వసీమ్ పాల్గొనిఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అశ్వాపురం జూనియర్ కళాశాలలో
# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**అశ్వాపురం జనవరి 03 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ మరియు కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే



జయంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రప టానికి పూల మాలలు ధరించి నివాళులు అర్పించినారు. తరువాత మహిళ అధ్యాపకులు ఉషారాణి, అరుణ, నాగిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శేషబాబు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళలకు అందరికీ ఆదర్శమని, తాను గొప్ప సంఘసంస్కర్ణకర్తని, గొప్ప రచయిత అని, తొలి మహిళ ఉపాధ్యాయురాలని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిహెచ్ వీర్రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ చార్టర్ గవర్నర్
# బాధ్యతలు స్వీకరించిన కాళీకృష్ణ



**దేవరపల్లి జనవరి 03సూర్య న్యూస్** దేవరపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సామాజిక సేవతత్పరులు డాక్టర్ శ్రీకాకోళపు కాళీకృష్ణకు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా చార్టర్ గవర్నర్ బాధ్యతలను సంస్థ అధ్యక్షులు తిరివేది వేణుగోపాల్ దార శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందించారు.ఈసందర్భంగా సంస్థ అధ్యక్షులు తిరివేది వేణుగోపాల్ మాట్లాడుతూ సమాజ సేవలో కాళీకృష్ణ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని అన్నారు సంస్థ సభ్యులు ఘనంగా సన్మానించారు.తన సేవలు గుర్తించి బాధ్యతలు అందించిన సంస్థకు కాళీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## విశాఖ- తిరుపతి వందే భారత్ ట్రైన్ కు
# సామర్లకోటలో హాల్ట్ కల్పించాలి

**కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరిన కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్**

**కాకినాడ బ్యూరో జనవరి 03 సూర్య న్యూస్** త్వరలో ప్రారంభం కానున్న విశాఖపట్నం-తిరుపతి నగరాల మధ్య నడిచే వందేభారత్ ట్రైన్ కు సామర్లకోట జంక్షన్ లో హాల్ట్



కల్పించాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రముఖ ఆధ్యాత్మిక నగరం తిరుపతికి నిత్యం వేలాదిమంది భక్తులు రాకపోకలు సాగిస్తున్న దృశ్యా ప్రస్తుతం నడుస్తున్న రైళ్లకు అదనంగా అత్యాధునిక సౌకర్యాలతో విశాఖ తిరుపతి మధ్య వందేభారత్ ట్రైన్ నడపాలని కూటమి ఎంపీలు గతంలో కేంద్రంపై ఒత్తిడి తేవడంతో త్వరలోనే విశాఖ- తిరుపతికి మధ్య వందే భారత్ ట్రైన్ నడిపేందుకు రైల్వే శాఖ కసరత్తు చేస్తుందని తెలిపారు. సామర్లకోట జంక్షన్ లో వందే భారత్ కు హాల్ట్ కల్పిస్తే కాకినాడ జిల్లా ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, ఈ మేరకు రైల్వే శాఖ మంత్రి కి లేఖ రాయడం జరిగిందని, త్వరలోనే ఢిల్లీలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి హాల్ట్ కోసం విన్నవిస్తానని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం
# ఇద్దరు వ్యక్తులు మృతి

**పెద్దవడుగూరు జనవరి03 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని కిష్టపాడు రాయలచెరువు ప్రధాన రహదారిలో బొలెరో వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా ఇద్దరు వ్యక్తులు




అక్కడికక్కడే మరణించడం జరిగింది. మరణించిన వారు కర్నూలు జిల్లా తుగ్గలి మండలానికి చెందిన చెన్నంపల్లి గ్రామస్తులు అని సమాచారం. అతివేగమే ఇందుకు కారణమా లేక మరి ఏదైనా కారణాలు తెలియాల్సి ఉండగా తరచూ అదే ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయిన ప్పటికీ సంబంధిత అధికారులు కనీసం హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడం అధికా రుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని చెప్పాలి బొలెరో వాహనం లో ఉన్న వ్యక్తిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా మరణించిన వారిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వా సుపత్రికి తరలించడం జరిగింది.సంఘటనా స్థలాన్ని పోలీసులు పర్యవేక్షించడం జరిగింది.

## రూ.40లక్షలు విలువ గల వాహనంతో సహా
# ఎర్రచందనం స్వాధీనం

**భాకరాపేట చామల రేంజ్ అటవీశాఖ అధికారి వెంకటరమణ**

**చిన్నగొట్టిగల్లు జనవరి 03 సూర్య న్యూస్ :** 40 లక్షల రూపాయల విలువగల వాహనంతో సహా ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు భాకరాపేట చామల




రేంజ్ అటవీశాఖ అధికారి వెంకటరమణ తెలిపారు. శుక్రవారం భాకరాపేట విలేకర్ల సమావేశంలో రేంజర్ వెంకటరమణ తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. చంద్రగిరి మండలం మిట్టపాలెం వంతెన వద్ద అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న బొలెరో వాహనాన్ని కాపు కాయడంతో, వాహనం అతి వేగంగా రేణిగుంట వైపు ప్రయాణించడంతో వెంబడించిన అటవీ సిబ్బంది ఎట్టకేలకు గాజుల మండ్యం సమీప ప్రాంతంలో వాహనాన్ని వదిలిపెట్టి దొంగలు పారిపోయారన్నారు . అందులో ఉన్న 900 కేజీల బరువు గల 31 ఎర్రచందనం దుంగలను వాహనంతో సహా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వాహనంతో సహా వీటి విలువ 40 లక్షల వరకు ఉంటుందని ఆయన తెలిపారు.ఈ దాడిలోయఫ్ ఎస్ ఓ ప్రదీప్ కుమార్, యఫ్ బి ఓలు రాజేష్ కుమార్,రవి డ్రైవర్ లు శంకర్ ప్రభుతేజ,ప్రొటెక్షన్ వాచర్లు శ్రీనివాసులు కేశవులు అంజన్ కుమార్, వినీల్ కుమార్ పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి మార్గదర్శి సావిత్రిబాయి పూలే


**గుంతకల్లు జనవరి 03 సూర్య న్యూస్ :** సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షురాలు భారతి ఆధ్వర్యంలో రాజేంద్రప్రసాద్ స్కూల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు నాయక్ ,వెంకటేష్ , భారతి, ఎల్లిపాయల ఆనంద్ మాట్లాడుతూ... ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది.కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల , మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు అని ,నూతన వ్యవస్థ కోసం,



ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేశారు. అని పాఠశాల నడపటం ఉన్నత, అగ్రవర్ణాలకు నచ్చలేదు. దీంతో ఆమెపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారు. బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తరువాత మార్చుకుని, మరలా వచ్చేటప్పుడు బురద చీరను కట్టుకుని వచ్చేది ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా “నా విధిని నేను నిర్వహిస్తున్నాను” అని సమాధానం చెప్పేవారు, పట్టు వీడక వారు సాగించిన విద్యా ఉద్యమానికి తక్కువ కాలంలోనే సహకారం, గుర్తింపు లభించాయి అని ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ ,ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్, ఎల్లిపాయల ఆనంద్ ,అరుణ్ మరియు స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఎస్ఎంసి
# శిక్షణ తరగతులు

**హిందూపురం జనవరి 03 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండల రీసొరోస్ సెంటర్ నందు మండల స్థాయి ఎస్ఎంసి ట్రైనింగ్ గురువారం





జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ నాగరాజు నాయక్ మాట్లాడుతూ ఎస్ఎంసి ట్రైనింగ్ ని అందరూ ఉపయోగించుకోవాలని బడి బయట పిల్లల్ని బడిలో చేర్చడం బాల్యవివాహాలను అరికట్టడం తదితర బాధ్యతలు తీసుకోవాలని తెలియజేశారు. ఎస్ఎంసి ట్రైనింగ్ అబ్జర్వర్ మాస్టర్ ట్రైనర్ పఠాన్ బాబాద్దీన్ ఖాన్ మాట్లాడుతూ ఎస్ఎంసి చైర్మన్ పదవి అనేది ఒక బాధ్యతగా తీసుకొని పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని, పాఠశాల అవసరాలు ఏవేవి ఉన్నాయో వాటిని తెలుసుకొని వాటిని తీర్చడానికి మరియు బాలల హక్కులను కాపాడడానికి నిరంతరం కృషి చేయాలని ఎస్ఎంసి మెంబర్స్ ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 కుళ్లాయప్ప గారు ఆర్ పి లు సురేష్ బాబు, శ్రీనివాసులు, లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయులుమరియు ఎస్ఎంసి మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులతో భూ సమస్యలకు
# చక్కటి పరిష్కారం

**హొలగుంద జనవరి 03 సూర్య న్యూస్:** రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు చక్కటి పరిష్కారం దొరుకుతుందని తాసిల్దార్ సతీష్ అన్నారు ఈ సందర్భంగా మండలంలోని




ఇంగళదహాళ్ గ్రామంలో వీఆర్వో ఈరన్న, సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులో వారు పాల్గొన్నారు. ఇందులో భాగంగా గ్రామంలో వివిధ రకాల భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులో 8 వినతులు అందాయని వాటిని త్వరలో శాఖా పరంగా పరిశీలన జరిపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సర్వేయర్లు, సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి

**సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి**

**మహబూబాబాద్ జనవరి 03 సూర్య న్యూస్:** భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు.శుక్రవారం బయ్యారం మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా..ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల కోసం జ్యోతి రావు పూలే గారితో కలిసి ఎంతోమందికి విద్యను అందించిన మహనీయులని కొనియాడారు.మన దేశంలో మొట్ట





మొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా పనిచేసి నేటికీ ఎంతో మంది మహిళలకు ఆదర్శనీయమయ్యారని పేర్కొన్నారు.పూలే ఇద్దరు దంపతులు సమాజంలో విద్య ప్రాధాన్యతను తెలియజేస్తూ..ఎన్నో పాఠశాలను ప్రారంభించి ప్రతిఒక్కరికీ అక్షర జ్ఞానం చేసారని, అలాంటి మహానియురాలిని వారి జయంతి సందర్భంగా స్మరించుకోవడం చాలా గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి, సూరం సుధాకర్ రెడ్డి,వీరబోయిన సంపత్,మండ నాగరాజు,లక్ష్మి,భాస్కర్, సారక శ్రీనివాస్, నర్సయ్య, శ్రీనివాస్,సుధాకర్ రెడ్డి,ఉపేందర్,నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల నిర్వహణపై శిక్షణా సమావేశం

**ఆత్రేయపురం జనవరి 03సూర్య న్యూస్ :** పాఠశాలల నిర్వహణపై శిక్షణా సమావేశం జరిగింది. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ పై ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, సభ్యులకు జరిగిన ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించగా,




మండల ఎంఈఓ లు వర ప్రసాద్, పాచ్చ సాహెబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అబివృద్దిలో యాజమాన్య కమిటీ విశిష్టమైన భాధ్యతలు, విధులు, అధికారాలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు తరగతికి తగిన సామర్థ్యాలు పెంపొందించుటలో పాఠశాల యాజమాన్య కమిటీ కీలక పాత్ర పోషించాలన్నారు. పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత %ఉ% పారిశుధ్యం, బడి బయట పిల్లలను బడిలో చేర్పించడం, మధ్యాహ్న భోజన నిర్వాహక, టాయిలెట్స్%ఉ% మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమంలో అవగాహన కల్పించామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.వి.వి.ఎన్.ఎస్.ప్రసాద్, బి.ఎన్. వాసుకి, సురేష్ కె.ఆర్.పి ( కీ రిసోర్స్ పర్సన్స్ ) లుగా ఉండి, ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్లు, సభ్యులకు అవగాహన కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, తదితర ఉపాధ్యాయులు, ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, సభ్యులు, ఎం.ఐ.ఎస్. రాంబాబు సి.ఆర్.ఎంటీలు రాజేంద్ర, ఆత్మారావు, సుధాకర్, జాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎవరైనా కష్టాల్లో ఉంటే వారికి సాయం చేయడమే

**బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు**

**అగ్ని ప్రమాద బాధితులకు 5,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం...25 కిలోలు బియ్యం పంపిణీ**

**తూర్పుగోదావరి /గోకవరం జనవరి 03సూర్య న్యూస్:** రాజకీయ పార్టీలకు, కులామతాలకు అతితంగా ఎవరైనా కష్టాల్లో ఉంటే వారికి సాయం చేయడమే విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సంస్థ ముఖ్య ఉద్దేశ్యమని, రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గుమ్మాల దొడ్డి గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన దళితులు మేపెల్లి పెద్దబ్బులు, నాగలక్ష్మి దంపతుల తాటాకిల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. విషయం తెలుసుకున్న కంబాల శ్రీనివాసరావు గురువారం రాత్రి బాధితుల వద్దకు వెళ్లి కాలుపోయిన ఇంటిని పరిశీలించారు. వారిని పరామర్శించి, ధైర్యం చెప్పి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తానని భరోసా కల్పించారు. తక్షణమే సహాయంగా 5,000 వేలు రూపాయలు నగదును, 25 కిలోల బియ్యంన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను మానవత్వానికే ప్రాధాన్యమిస్తాన్నారు. తన వద్దకు సాయం కోసం ఎవరు



వచ్చిన లేదనకుండా సాయం చేసి తిరిగి పంపిస్తాన్నన్నారు. రామసేన తరుపున ఎన్ని సేవా కార్యక్రమాలు చేసినప్పటికి, భారతీయ జనతా పార్టీ తరుపున మరింత బాధ్యత పెరిగిందన్నారు. ముందు ముందు తమ కార్యక్రమాలు విస్తృతంగా ఉంటాయన్నారు. అనంతరం రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేదల కోసం ముందుగా స్పందించే ఏకైక వ్యక్తి కంబాల శ్రీనివాసరావు అన్నారు. విద్య, వైద్య, ఆర్థికపరంగా 99 శాతం సేవ కార్యక్రమాలను దళితులకే కంబాల శ్రీనివాసరావు అందిస్తున్నారన్నారు. అయన మానవత్వం, ధర్మం మీద నడుస్తున్నారని, ఆయన వెంట ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, నాయకులు దాసరి ధర్మ రాజు, రామ్ భద్రం, అడపాల వీరబాబు, వేగి సాంబ శివరావు, మందపాటి సతీష్, చందు, రాజు, హర్ష, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 04 జనవరి, 2025

## పూలే...మహిళలకు స్ఫూర్తినిచ్చిన
# మార్గదర్శకురాలు...!

**విద్యతో తమ కలలను సాకారం చేసుకోండి - సర్పంచ్ నాగ చెంగమ నాయుడు**

**సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో మహిళా ఉపాధ్యాయురాలకు ఘన సన్మానం**

**చిన్నగొట్టిగల్లు జనవరి 03 సూర్య న్యూస్ :** భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే మహిళలకు స్ఫూర్తినిచ్చిన మార్గదర్శకురాలని



చిట్టెచెర్ల పంచాయతీ సర్పంచ్ నాగ చెంగమ నాయుడు అన్నారు. శుక్రవారం సర్పంచ్ నాగ చెంగమ నాయుడు అధ్యక్షతన చిట్టెచర్లలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగ చెంగమ నాయుడు మాట్లాడుతూ సమాజంలో ఉన్న అజ్ఞానాన్ని పారదోలడానికి ఉన్న ఏకైక ఆయుధం విద్య మాత్రమేనని అన్నారు. సావిత్రిబాయి పూలే విద్యను సాధించి చైతన్య వంతురాలైంది కాబట్టే నాడు ఉన్న బానిసత్వ పరిస్థితుల నుంచి విముక్తి చెందిందన్నారు. సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, శూద్రులకు, యావత్తు స్త్రీ జాతికి విద్యను అందించాలన్న లక్ష్యంతో పాఠశాలలను నెలకొల్పడానికి పోరాడిన దిశాలి అని అన్నారు. 1897 వ సంవత్సరంలో పూణేలో వచ్చిన భయంకర మైన ప్లేగు వ్యాధిగ్రస్తులకు ఆమె అందించిన సేవలు మరచిపోలేనివని ఆమెను కొనియాడారు. విద్యతో తమ కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకాలుగా ఉన్న ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాణానికి నిర్మాతలని అన్నారు. ప్రజల మన్ననలను పొందేలా సేవలందించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం హెచ్ఎం వెంకట సునీత టీచర్ సరోజలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సబితా,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, రత్న, చంద్రారెడ్డి, రవీంద్రారెడ్డి సహదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన
# మహోన్నతురాలు సావిత్రిబాయి పూలే

**ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు**

**సావిత్రిబాయి పూలే జయంతి ని బాలికా అక్షరాస్యత దినోత్సవం గా ప్రకటించాలి**

**కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్ డిమాండ్ ..**

**గోనెగండ్ల జనవరి 03 సూర్య న్యూస్ :** సావిత్రిబాయి పూలే జయంతిని బాలికా అక్షరాస్యత దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు







కరుణాకర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన గోనెగండ్ల లోని బస్టాండ్ ఆవరణంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి 194వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సామాజికవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రి బాయి పూలే చిత్రపటానికి కెవిపిఎస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్, దండు ఖాజా లు మాట్లాడుతూ మహిళల చదువు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమూర్తి, ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహారాష్ట్రలోని పూణే ప్రాంతంలో ఒక నిరుపేద రైతు కుటుంబంలో పుట్టి భర్త సహకారంతో విద్యను నేర్చుకొని భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తింపబడిందని పేర్కొన్నారు. మహిళల హక్కుల కోసం మరియు నూతన వ్యవస్థ కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టి పోరాటం చేసిందని తెలిపారు. ఆమె ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాటికాపర్లు మల్లికార్జున, రంగన్న, తిమ్మప్ప, ఆటో యూనియన్ నాయకులు సూరి,మస్తాన్,నాగేష్, ఈరన్న, ఉరుకుందు, వీరేష్,డప్పు కళాకారులు మారేష్, ఆదం,పంచాయతీ కార్మికులు బతకన్న, నరసింహుడు,రాజు, యశోద, సుశీలమ్మ, టైలర్స్ అసోసియేషన్ నాయకులు నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లింగ వివక్షత లేని సమాజం...
# మన అందరి బాధ్యత – డాక్టర్ అరుణ

**గుంతకల్లు జనవరి 03 సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ సూచనల మేరకు డాక్టర్ అరుణ ఆధ్వర్యంలో




ఆరోగ్య విద్యా బోధకుడు సత్యనారాయణ మరియు వేణుగోపాల్ ప్రభుత్వ ఐటిఐ కళాశాల గుంతకల్లు నందు లింగా వివక్షత లేని సమాజం మన అందరి బాధ్యత అని, అందుకు ప్రతి ఒక్కరు లింగా వివక్ష నిర్మూలనకు ఇంటి నుండే నాంది పలకాలని డాక్టర్ అరుణ అన్నారు.లింగ వివక్షత నిర్మూలన, మహిళలు మరియు పిల్లల భద్రతనే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని, లింగ సమానత్వం అనేది స్త్రీ పోరాటం మాత్రమే కాదని మానవ పోరాటమని, ఆడపిల్ల స్వేచ్ఛగా తిరిగి ఇంటికీ రాగలగడం లో సొసైటీ బాధ్యత కూడా వుందని అన్నారు. లింగ వివక్షత ను సమూలంగా నిర్మూలించుటకు మనమందరం మన ఇంటి నుండే ప్రారంభించాలని అన్నారు. కాలానుగుణంగా లింగ వివక్షత తగ్గుతున్నదని సమూల నిర్మూలనకు ప్రజలను మరింత చైతన్య పరచవలసిన అవసరము ఉందని అన్నారు. బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని తద్వారా ఎన్నో అనారోగ్య, కుటుంబపర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, బాల్య వివాహాలు, పీసీ పీఎన్డీటీ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ మాట్లాడుతూ... లింగ వివక్షత సరికాదని ఆడ, మగ పిల్లలను సమానంగా చూడాలని సూచించారు. కొందరు గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని గర్భంలో ఉన్నది ఆడ శిశువని నిర్ధారించుకొని భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని వారు పీసీ పీఎన్డీటీ చట్టం కింద శిక్షార్హులన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మరియు స్టాఫ్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్యకర్తలు కోడిగుడ్లు, పాలు జోరుగా అమ్మకాలు..!

**అంగన్వాడి కార్యకర్తలపై సభలో ఫిర్యాదు చేసిన మురవణి ఎంపీటీసీ..!...సమస్యలపై సభ అధ్యక్షురాలు ఫిర్యాదు**

**పెద్దకడబూర్ జనవరి 03 సూర్య న్యూస్** మండలం లో ఎంపీడీవో కార్యాలయం నందు శుక్రవారం సర్వసభ



సమావేశంలో పలు సమస్యలపై హెచ్ మురవణి ఎంపీటీసీ మాట్లాడుతూ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో కార్యకర్తలు ప్రభుత్వం పంపిణీ చేసిన నిత్యవసర సరుకులు అక్రమంగా ప్రవేట్ వ్యక్తులకు అమ్మకాలు జోరుగా జరుపుతున్నారని మురవణి ఎంపిటిసి సర్వసభ సమావేశంలో మహిళ అంగన్వాడి సమస్యలపై గళం విప్పుతూ పలుమార్లు అంగన్వాడి కార్యకర్తలపై ఉన్నత అధికారులుకు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోవడంలేదని సభ అధ్యక్షురాలికి తెలియజేసింది. అంతేకాకుండా మురవాణి గ్రామంలో డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలపై గత ప్రభుత్వం నుంచి అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కూడా అధికారుల మాత్రం పట్టించుకోవడంలేదని సర్వసభ సమావేశంలో మురవణి ఎంపీటీసీ ఆవేదన వ్యక్తం చేసింది. అనంతరం హనుమపురం



ఎంపిటిసి నరవ శశిరేఖ ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలని పలుమార్లు హనుమపురం గ్రామంలో తాగు నీటి డ్రైనేజ్ సమస్యలు విద్యుత్ సమస్యలు అధికారులకు వినిపించుకున్నా కూడా అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదని సర్వసభ సమావేశంలో అధికారులను నిలదీశారు. అంతేకాకుండా రాష్ట్ర మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేశారు సర్వసభ సమావేశంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేకపోవడంతో అధికారులపై హనుమపురం ఎంపీటీసీ నరవ శశి రేఖ మండిపడ్డారు. కనీసం రాష్ట్ర మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గౌరవం ఈకపోవడంతో సమంజసం కాదని అన్నారు ఇలాంటి తప్పిదల్లు మరోసారి జరగకుండాగా సభాధ్యక్షురాలు తప్పులు జరగకుండా చూడాలని ఎంపీటీసీ నరవ శశిరేఖ అన్నారు .



ఈ కార్యక్రమంలో ఓ విచిత్రం ఏమిటంటే సర్వసభ సమావేశంలో గ్రామాలకు పట్టుకొమ్మలైన గ్రామ సర్పంచ్లు లేకపోవడంతో సభలో జరిగే విషయాలను ప్రజలకు ఏ విధంగా చేరవేస్తారని అక్కడున్న అధికారులు గుసగుసలుగా మాట్లాడుకున్నారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బాపురం శ్రీవిద్య ,యు ఆర్ డి ఓ జయరాముడు తాసిల్దార్ శ్రీనాథ్ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్ , ఈవో వరప్రసాద్ , ఎంఈఓ సువర్ణ , సర్పంచ్ రామాంజనేయులు, సర్పంచ్ ఇస్మాయిల్, సర్పంచ్ లక్ష్మన్న, సర్పంచ్ చంద్రశేఖర్, మండల అధికారులు మండల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్ర దాత రావుల మల్లికార్జున్



**కొడవలూరు జనవరి 03 సూర్య న్యూస్** అల్లూరు మండలం నార్త్ ఆములూరు కు చెందిన రావుల మల్లికార్జున్ (52 సంబీ) అనారోగ్యముతో శుక్రవారం ఉదయం మృతి చెందినాడు. మన సేవా సంస్థ కార్యనిర్వహులు దేవుళ్ళ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మన సేవా సంస్థ సహకారంతో ఆయన కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను నెల్లూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు దానం చేసినారు. నేత్రాలను ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ హై టెక్నీషియన్ సునీల్ స్వీకరించారు.


## కృష్ణ జింకను కాపాడిన ఫారెస్ట్ అధికారులు



**గోరంట్ల జనవరి 03 సూర్య న్యూస్** మండల పరిధిలో గల కాగానపల్లి గ్రామ పంట పొలాల్లో కదలలేని స్థితిలో ఉన్న కృష్ణ జింకను గమనించిన కాగానపల్లి గ్రామ రైతులు ఫారెస్ట్ అధికారులు రాహుల్ రామకృష్ణ కి సమాచారం అందించడంతో వెంటనే అక్కడికి చేరుకుని కదలలేని స్థితిలో ఉన్న కృష్ణ జింక ను చికిత్స చేయించికాపాడారు. అనంతరం పుట్టపర్తి కరుణ సొసైటీ కి అప్పగించారు.

## మండలంలో ముగిసిన గ్రామ
# రెవెన్యూ సదస్సులు

**దుత్తలూరు జనవరి 03 సూర్య న్యూస్** మండల పరిధిలోని బ్రహ్మేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు శుక్రవారం గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించడం




జరిగింది. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ వై నాగరాజు మాట్లాడుతూ, దుత్తలూరు మండలంలో ఉన్నటువంటి అన్ని పంచాయతీల్లో షెడ్యూల్ ప్రకారం ఈరోజుతో గ్రామ రెవెన్యూ సదస్సులు ముగియడం జరిగిందని అన్నారు. దాదాపు గత పోయిన నెల 6వ తేదీ నుంచి దుత్తలూరు మండలంలోని పంచాయతీల్లో భూ రీ సర్వే సదస్సు కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో భాగంగా, మొత్తం మీద అన్ని పంచాయతీల్లో 156 అర్జీలు వచ్చాయని అన్నారు.ఇందులో 30 అర్జీలను పరిశీలించి పరిష్కరించడం జరిగిందని అన్నారు.మిగిలిన 126అర్జీలను కూడా పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తానని తెలిపారు. అలాగే ఆయా పంచాయతీల్లోని భూమి కలిగిన రైతులు గ్రామ రెవెన్యూ సదస్సుల్లో చక్కగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం జరిగిందని అన్నారు.ఈరోజు జరిగిన భూ రీ సర్వే గ్రామ రెవెన్యూ సదస్సులో రెవిన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, రైతులు , నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బత్తిని రామ్మూర్తి కి కాంగ్రెస్ పార్టీకి
# ఎటువంటి సంబంధం లేదు

**కోడి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు**


**మహబూబాబాద్ జనవరి 03 సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్టీ బాలాజిపేట గ్రామానికి చెందిన బత్తిని రాంమూర్తి అనే వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ కి ఎటువంటి సంబంధం లేదని ఆ పార్టీ గ్రామ



శాఖ అధ్యక్షుడు కోడి శ్రీనివాస్ తెలిపారు. ఈ వ్యక్తి వల్ల కాంగ్రెస్ పార్టీ రోజు రోజుకి నష్టపోతుందని,అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరి గ్రూపులు సృష్టిస్తూ పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థికి సపోర్ట్ చేశాడని, పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ సమన్వయ మీటింగ్ ఏర్పాటు చేయగా ఆ మీటింగ్ కి రాలేదనీ అన్నారు. మండల అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి ఇద్దరు వారి ఇంటికి వెళ్ళి మీటింగ్ రావాలని కోరగా రాలేదు.ఆ ఎన్నికల్లో బిఆర్ఎస్ కి సపోర్టు చేసాడని ఎమ్మెల్యే కోరం కనకయ్య ఎస్ డి ఎఫ్ నిదుల నుండి హైమాక్స్ లైట్స్ ఏర్పాటు చేయగా అవి గత బిఆర్ఎస్ ఎంపీ ద్వారా తెచ్చినవని సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకున్నాడనీ,ఎమ్మెల్యే ఆదేశానుసారం తులారం ప్రాజెక్ట్ కాలువలు పూడిక తీసి వినోభానాగర్, గౌరారం, బాలాజిపేట గ్రామ రైతులకు నీరు అందించడం వల్ల రైతులు ఆనందంగా వుంటే కాలువలు పూడిక తీయడం వలన ఎవరికి ఉపయోగం లేదు అని ప్రచారం చేశాడని,బిఆర్ఎస్ కార్యకర్త అయిన తైగళ్ళ శ్రీనును ఇందిరమ్మ కమిటీ మెంబరుగా పెట్టాడని, అతని జన్మదినం కూడా బిఆర్ఎస్ నాయకులతో కలిసి చేసుకున్నాడని, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరోపించారు.ఈ విధంగా ఇంకా అనేక పార్టీ వ్యతిరేక, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నాడనీ,గ్రామ కార్యకర్తల సమావేశంలో పై విషయాలను చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేసి బత్తిని రామ్మూర్తి అనే వ్యక్తి ని పార్టీ నుంచి శాశ్వతంగా తొలగించడం జరిగిందనీ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కోడి శ్రీనివాస్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

# ప్రాణదాన ట్రస్టుకు విరాళం

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 03 సూర్య న్యూస్** శుక్రవారం రోజున శ్రీశైలం దేవస్థానంలో ప్రాణదాన ట్రస్టుకు విరాళం రూ. 1,00,116 /-లను హైదరాబాద్ కు చెందిన కె.




హరగోపాల్, అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు ఎం. మల్లికార్జునకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# ధరణిలో చెరగని పేరు సావిత్రిబాయి పూలే

**దళిత సంఘ యువ నాయకులు దుర్గా ప్రసాద్ మరియు తెదేపా మైనారిటీ కార్యనిర్వహక కార్యదర్శి కె.ఎండి. ఆదాం**

**హొళగుంద జనవరి 03 సూర్య న్యూస్:** ధరణిలో చెరగని పేరు సావిత్రిబాయి పూలేదని ఆమె193వ జయంతిని పురస్కరించుకొని దళిత సంఘ యువ నాయకులు దుర్గా ప్రసాద్ మరియు తెదేపా మైనారిటీ కార్యనిర్వహక కార్యదర్శి కె.ఎండి.ఆదాంలు స్తానిక కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి ఆమె ఆశయ సాధనలు కొనసాగాలని కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ,దళిత సంఘ యువ నాయకులు దుర్గా ప్రసాద్ మరియు తెదేపా మైనారిటీ కార్యనిర్వహక కార్యదర్శి కె.ఎండి.ఆదాంలు మాట్లాడుతూ స్త్రీకి విద్య నిరాకరణ రోజులలో సావిత్రిబాయి పూలే మనోధైర్యంతో భర్త అండతో చదువుకొని అంటరాని వారికి, స్త్రీలకు చదువు చెప్పిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని, ఆమె జీవితంలో ఎదుర్కొన్న వివక్షత, అసమానతలు, ఎదుగుదల గూర్చి




విద్యార్థినీలకు తెలియజేశారు. ఆ రోజుల్లోనే 50 పాఠశాలలను స్త్రీల కోసం ఏర్పాటు చేసి,భారతదేశంలో కరువు కాటకాలు ఏర్పడినప్పుడు 1869, 70 సంవత్సరాలలో ఎంతో మందికి అన్నదానము, వైద్యము చేసి ఆదుకున్నారన్నారు. సతీసహగమనం, బాల్యవివాహాలను వ్యతిరేకించి వితంతు పునర్వివాహ చట్టాలను తీసుకురావాలని



ఎన్నో ఉద్యమాలు చేశారని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సావిత్రిబాయి పూలే ఆశయంతో ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల మహిళా టీచర్స్ స్టాఫ్ మరియు విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## విద్యాభివృద్ధి కోసం సావిత్రిబాయి పూలే
# సేవలు చిరస్మరణీయం



**ఆలూరు/హొళగుంద జనవరి03 సూర్య న్యూస్:** విద్య అభివృద్ధికి సావిత్రి బాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయం అని ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ అన్నారు..శుక్రవారం ఆలూరు మండలం లోని తుంబల బీడు గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో సంఘసంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి ఆమె చేసిన సేవలను వివరించారు..మొట్టమొదటి మహిళా గురువు గా అహర్నిశలు కృషి

## అంతర్జాతీయ మార్కెట్ కు అనుగుణంగా
# పోగాకు పండించాలి!

**టొబాకో బోర్డు విస్తరణాధికారి దామోదర్**

**గోపాలపురం జనవరి 03 సూర్య న్యూస్:** అంతర్జాతీయ మార్కెట్ కు అనుగుణంగా నాణ్యమైన పొగాకును పండించి గిట్టు బాటు ధర సాధించుకోవాలని టొబాకో బోర్డు





విస్తరణాధికారి జి. దామోదర్ రైతులకు తెలిపారు. శుక్రవారం టొబాకో బోర్డు వేలం కేంద్రం నందు బోర్డు ప్రారంభించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్.ఎల్. ఎస్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విస్తరణాధికారి దామోదర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణానికి అనుగుణంగా శాస్త్రవేత్తలు సూచించిన సూచనల మేరకు, రసాయనిక, ఎరువులు పురుగు మందులు వాడాలని అన్నారు. రసాయనిక ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. క్రిమిసంహారక మందుల వల్ల పొగాకు నాణ్యతను కోల్పోతున్నామని, అన్నారు. సేంద్రియ ఎరువుల వాడడం వలన భూమిలో ఉన్న పోషక విలువలను, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. పంట సాగులో కలుపు నివారణకు గడ్డి మందు వాడటం వల్ల భూమి విషతుల్యం అవుతుందన్నారు. రీజనల్ మేనేజర్ జి ఎల్ కె ప్రసాద్ మాట్లాడుతూ బోర్డు ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో రైతుల సహకారం కొనియాడ తగినదని అన్నారు. భారతదేశంలో ప్రధాన వాణిజ్య పంట అయిన పొగాకు ద్వారా మెట్ట ప్రాంత రైతాంగం ఆటుపోట్లకు తట్టుకొని నిలదొక్కుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందారని తెలిపారు. ఆకురేల్చు యంత్రములను, క్యూరింగ్ విధానములో ఎలక్ట్రి ఫైడ్ విధానం రైతులకు సమకూరిస్తే మెన్ పవర్ సమస్య తగ్గించుకోవచ్చని రైతులు విస్తరణాధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటివరకు బోర్డు బ్యాంకుల ద్వారా మరియు ఎరువుల సప్లై ద్వారా రైతులకు అండగా ఉన్న కారణంగా సన్న చిన్న కారు రైతుతో సైతం వ్యవసాయం సాగు చేసుకోవటానికి అనుకూలత ఏర్పడిందని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి టి ఆర్ ఐ శాస్త్రవేత్త సుబ్బయ్య, టొబాకో బోర్డు ఆక్షన్ మేనేజర్ కె వి రామాంజనేయులు, ఏ ఎస్ అమూల్ డి శ్యామ్, దేవరపల్లి ఏఎస్ కే, హేమస్మిత, కొయ్యలగూడెం బోర్డు ఏఎస్ గ్రేస్ మార్గరేట్, జంగారెడ్డిగూడెం బోర్డు -1,2 ఏ ఎస్ లు బి.శ్రీహరి,సురేంద్రరైతుసంఘంఅధ్యక్ష కార్యదర్శులు విల్లూరి రాంబాబు, దుగ్గిరాల రాంబాబు, గద్దె శేషగిరిరావు, ఉండవల్లి సత్యనారాయణ, నందమూరి సత్యనారాయణ, గెడా.భాస్కరరావు పలువురు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి సమాజంలో మహిళలు ఆర్థికంగా
# అభివృద్ధి చెందాలి:హెచ్ఎం సతీష్

**గోపాలపురం జనవరి 03 సూర్య న్యూస్ :** నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రధాన ఉపాధ్యాయులు అంకంసతీష్ తెలిపారు. శు



క్రవారంమండలంలోని మండల పరిషత్ ప్రాథమిక ప్రత్యేక పాఠశాల భీమోలు లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ అధ్యక్షతనసావిత్రిబాయి పూలేజయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ నేటి సమాజంలో ఏ రంగంలోనైనా వ్యక్తులను తీర్చిదిద్దేది ఒక్కఉపాధ్యాయుడేనని, పూర్వకాలం లో విద్యాభ్యాసన ఎంతో కష్టంగా ఉండేదని, మహిళా విద్య ఎక్కడ ఉండేది కాదని, మహిళలకు విద్య ఎంతో అవసరం అని ఎలుగెత్తి చాటి, మహిళల పాలిట ఆశాదీపం గా నిలిచి దేశంలోనే "తొలి మహిళ ఉపాధ్యాయురాలు" గా పేరుగాంచిన గొప్ప మహిళా సావిత్రిబాయి పూలే అన్నారు. మహిళా రంగానికి, మహిళా విద్యకు ఎంతో సేవచేసిన వ్యక్తిగా ఈమె పేరుగాంచారు. ఒక సామాన్య రైతు కుటుంబంలోజన్మించిందని, పూలేకు 9.ఏటనే 12 ఏళ్ల జ్యోతిరావు పూలే తో వివాహం జరిగిందని,తల్లిదండ్రులు నిరక్షరాస్యులు అన్నారు.బాల్య వివాహాలు,మూఢనమ్మకాలకు సతీసహగమనానికి, వ్యతిరేకంగా వితంతు పునర్వివాహాల కోసం బలమైన ఉద్యమాన్ని సావిత్రిబాయి పూలే నడిపారని తెలిపారు. ప్రతి ఆడపిల్ల చదవడం రాయడం నేర్చుకోవాలని ఆమె కలలు కనేవారు అన్నారు. ఈమె కుల వివక్షతను వ్యతిరేకించేదని, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించడం, సామాజిక సమానత్వం, గుణాలు కలిగిన గొప్ప సంఘసంస్కర్తలలో ఒకరు గా గుర్తింపు పొందారని అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని అన్నారు. స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి పూలే అన్నారు.మహిళా ఉపాధ్యాయునిబొంతు తేజస్వినికి ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు, మహిళలు సాలువాతో సత్కరించి,ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లులు, వంట ఏజెన్సీ నిర్వాహకులు, ఎస్ఎంసి సభ్యులు సిఆర్పి కొయ్య నాగరాజు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి



**తూర్పుగోదావరి /రాజానగరం జనవరి03 సూర్య న్యూస్ :** జాతీయ రహదారి గైట్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మరణించాడు. మరొకరికి తీవ్రగాయాలైనాయి. రాజమహేంద్రవరం రూరల్ మండలం తొర్రేడుకు చెందిన మంగం భరత్ చంద్ర(29), గొల్లపల్లి నాగేంద్ర మెటారు సైకిల్పు పై శుక్రవారం ఉదయం కాకినాడ నుండి తొర్రేడు వెలుతున్నారు. గైట్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఎదురుగా వెలుతున్న లారీని దాటిస్తుండగా మెటారు సైకిల్ హ్యాండిల్ లారీకి తగలడంతో రహదారిపై ఇద్దరు క్రింద పడిపోయారు. దీంతో వెనక నుండి వస్తున్న మరో లారీ భరత్ చంద్రను ఢీ కొనడంతో తలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. నాగేంద్రను 108లో చికిత్స కోసం రాజమహేంద్రరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించి ఎస్ఐ నాగార్జున కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ కోటిలింగ శివ క్షేత్ర దత్తతను రద్దు చేయాలని హైకోర్టును ఆశ్రయించిన ఎస్ఎస్ రావు

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 03 సూర్య న్యూస్** మండలంలోనిముక్త్యాల(ముక్తేశ్వరపురం ) గ్రామంలో ఉన్న శ్రీ కోటిలింగ హరిహర మహా క్షేత్రం దత్తత వివాదం పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ క్షేత్ర చరిత్రను అలాగే ఆలయ నిర్వహణను ఒకసారి శివ భక్తులు. ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. 2006 వ సంవత్సర ప్రాంతంలో కంచికచర్ల పట్టణానికి చెందిన గద్దె ప్రసాద్ జగ్గయ్యపేట మండలం ముత్యాల గ్రామంలో కోటిలింగాల ప్రతిష్టతో శివ క్షేత్ర నిర్మాణం చేపట్టాలనే లక్ష్యంతో ప్రారంభించటం జరిగింది. ఇందుకుగాను ఈ ప్రాంతంలో సుమారు 50 ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఆలయాన్ని ప్రతిష్టించడం జరిగింది. ఈ భూములలో జైనథ్ ఆగ్రో ఫార్మ్స్ లిమిటెడ్ మరియు బండారుపల్లి పిచ్చేశ్వరరావు కే వెంకటేశ్వర్లకు చేసిన గిఫ్ట్ డీడ్ ద్వారా మొత్తం కలిపి 46 న్నర ఎకరాల భూమి సమకూర్చడం జరిగింది. ఈ క్షేత్రం పేరుతో అనేకమంది శివ భక్తి పేరుతో బ్రోకర్లు ఏర్పడి భక్తుల నుండి పెద్ద సంఖ్యలో వసూళ్ల కార్యక్రమాన్ని చేపట్టటం దీనిపై జగ్గయ్యపేటకు చెందిన కొదమల ప్రభుదాస్ ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తకు ఫిర్యాదు చేసిన మీదట వారు విచారణ జరిపి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ స్వాధీనం చేసుకొని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఆ మేరకు దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకుని గత 15 ఏళ్ల



నుండి నిర్వాహన సాగిస్తున్నారు. ఈ ప్రాంత చరిత్రలో శ్రీ కోటిలింగ హరి హర మహా క్షేత్రం ఎంతో ఘనంగా ప్రారంభించడం అందుకు శివ భక్తులు కూడా సహకరించటంతో పెద్ద ఎత్తున భక్తుల ఆదరణ పెరిగి ఆలయానికి ఆదాయ పనులు కూడా గణనీయంగా పెరిగాయి. ఆలయ వ్యవస్థాపకులు గద్దె ప్రసాద్ మరణించడంతో గుంటూరు జిల్లాకు చెందిన శివ స్వామి అనే కోటిలింగా ఆలయాన్ని తనకు దత్తత ఇవ్వవలసిందిగా కోరిన మీదట దేవాలయ అధికారులు ఇటీవల తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో దత్తతకు అవకాశం కల్పించడం జరిగింది. దేవాదాయ శాఖ అధికారులు పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడి ప్రైవేటు ట్రస్టుకు అప్పగించటంపై ప్రభుత్వానికి పలువురు ఫిర్యాదు చేయడం జరిగింది. అయినప్పటికీ దేవాదాయ శాఖ అధికారులు కాలయాపన చేయటంతో జగ్గయ్యపేటకు చెందిన సందల శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించగా విచారణకు సేకరించినట్లు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ నిబంధనలకు విరుద్ధంగా తనకున్న అధికారాలతో శివ స్వామితో కుమ్మక్కై అత్యంత ఆదాయం కలిగిన శ్రీ కోటిలింగ హరిహర మహా క్షేత్రాన్ని దత్తతనివ్వడం జరిగిందని. తప్పుడు ఉత్తర్వులను రద్దుచేసి దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోనే కోటిలింగ హరిహర మహా క్షేత్రాన్ని కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని న్యాయస్థానాన్ని కోరారు. శ్రీ పంచముఖ అమృత లింగేశ్వర స్వామి ప్రతిష్టించిన గుడి స్థలం సీలింగ్ భూమా.. పట్టా భూమిలో ఉందనే విషయాన్ని కూడా తేల్చాల్సిన అవసరం దేవాదాయ శాఖపై ఉంది.

# సావిత్రి బాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి

**ఆలూరు ఎంఈఓ కోమలాదేవి**



**కర్నూలు బ్యూరో జనవరి 03 సూర్య న్యూస్:** విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలేను అదర్శంగా తీసుకోవాలని కర్నూలు జిల్లా ఆలూరు ఎంఈఓ కోమలాదేవి సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఆలూరు పట్టణంలోని స్థానిక మెయిన్ స్కూల్ లో సావిత్రి బాయి పూలే జయంతి ఉత్సవాలను యూటీఎఫ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఆమె సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఖాశీమ్ ,మంజులమ్మ , అఫ్సర్ పాషా తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐద్వా మహిళా సంఘాల ఆధ్వర్యంలో
# సావిత్రి బాయి పూలే జయంతి



**హిందూపురం జనవరి 03సూర్య న్యూస్** స్థానిక హిందూపురం పట్టణం లోని ఇందిర పార్క్ లొ శుక్రవారం సామాజిక సంస్కర్త. తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు కె వి పి ఎస్, సి ఐ టీ యూ, ఎస్ ఫ్ ఐ, ఐద్వామహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఐద్వా సంఘముమహిళా నాయకులు మాట్లాడుతు, దేశం లోనే తొలి మహిళా ఉపాధ్యయరాలు గాపనిచేసిన ధీర వనిత సావిత్రి బాయి అని ఆమె చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ సిఐటియు ఎస్ఎఫ్ఐ మహిళా ఐద్వా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు వైద్యసేవలు
# పూర్తి స్థాయిలో అందేలా చూడాలి

**ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జనసేన పార్టీ**
**ఆలూరు నియోజవర్గ ఇంచార్జీ తెర్నేకల్ వెంకప్ప**

**ఆలూరు జనవరి 03 సూర్య న్యూస్ :** నియోజకవర్గం లోని ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందేవిధంగా వైద్యులు,సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని జనసేన





పార్టీ ఆలూరు నియోజవర్గ ఇంచార్జీ వెంకప్ప సూచించా రు. శుక్రవారం ఆలూరు ప్రభు త్వ ఆస్పత్రి ని ఆయన సంద ర్శించారు.గత ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో అన్ని వసతులు మిషనరీలతో నూతన భవనంను ఎందుకు ఆరంభించలేదని ప్ర శ్నించారు. రోగులకు పూర్తి స్థాయిలో ఉపయోగపడే నూతన భవన నిర్మాణం ఎందుకోసం ప్రారంభించలేదని వైద్యులను ప్రశ్నించారు. ప్రతిరోజు పేషెంట్లు వివిధ గ్రామాల నుంచి వైద్యం కోసం వస్తుంటారని అలాంటప్పుడు భవనం ఆరంభ విషయం పై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆరంభం అయ్యేలా చూస్తామన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల , బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.నాణ్యమైన బోధన అందేలా చూడాలన్నారు. ప్రజాసమస్యలపై జనసేన ఎప్పట్టికి ముందుంటుం దన్నారు. ఆయన వెంట నాయకులు చత్రపతి,మున్న ,యశోధ, భాష, మహేష్, రంగ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో...
# శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

**దేవరపల్లి జనవరి 03 సూర్య న్యూస్** 9వ జాతీయ కరాటే పోటీలలో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం వి హేమ కథ విభాగంలో గోల్డ్ మెడల్ మరియు కొమితే విభాగంలో బ్రాంచ్ మెడల కైవసం చేసుకు (5) ఎల్లో





బ్యాల్టలు (1) బ్రౌన్ బెల్టు పర్పుల్ (1) బెల్టులు సాధించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కిషోర్ మాట్లాడుతూ స్త్రీల ఆత్మ రక్షణకు కరాటే చాలా అవసరం చిన్నప్పటి నుంచి వారిని వారు ఎలా కాపాడుకోవాలో నేర్పించడం తల్లి దండ్రుల బాధ్యత అన్నారు ప్రస్తుత కాలంలో విద్య మాత్రమే కాక తల్లిదండ్రులు వారి యొక్క బాధ్యత అన్నారు.ఈ విధంగా ప్రోత్స హించడం వల్ల ఆకాశ శిఖరాలు అధిరోహిచడం మా విద్యార్థుల ద్వారా తెలియజేయడం జరిగింది మాకు ఎంతో గర్వకారణంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు మరియు ఏజి మ్ ప్రదసారధి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సచివాలయ ఉద్యోగుల సమస్యలను
# పరిష్కరించండి...


**సచివాలయ ఉద్యోగులు**

**హిందూపురం జనవరి 03సూర్య న్యూస్ :** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఉద్యోగ సమస్యలను వెంటనే




పరిష్కరించాలని లేపాక్షి మండల సచివాలయ ఉద్యోగులుఎంపీడీవోనరసింహమూర్తికిశుక్రవారం వినతిపత్రంఅందచేశారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుచు లేపాక్షి పంచాయతీ కార్యదర్శులు సచివాలయ ఉద్యోగులపై ఏక వచనంతో అగౌరవంగా మాట్లాడడం ,నిరంకుశంగా వ్యవహరించడం, అత్యవసర సమయాలలో కూడా సెలవు మంజూరు చేయక వ్యక్తిగత కక్షలకు దిగడం, జీతాల బిల్లు సకాలంలో పెట్టక ఇబ్బందులు కలిగించడం, పెన్షన్ పంపిణీ సమస్యలు, మహిళా ఉద్యోగుల సమస్యలు వివిధ అంశాల పైన సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొన్నటువంటి సమస్యల మీద ఎం పీ డీ వో కి రాతపూర్వకంగా కూలంకుషంగా వివరించడం జరిగినది. పై అన్ని సమస్యల మీద పరిష్కరించే విధంగా ఎంపిడిఓ చర్యలు తీసుకోవాలని సచివాలయం ఉద్యోగులు కోరడమైనది. ఈ కార్యక్రమంలో మండలంలోని సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థి షాజాద్ జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక







**కర్నూలు జనవరి 03సూర్య న్యూస్ :** జిల్లాలోని దేవనకొండ గ్రామానికి చెందిన హుస్సేన్ భాష,సబియ కుమారుడు షాజాద్ జాతిస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు వారు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మా కుమారుడు షాజాద్ కర్నూలు నగరంలోని శ్రీ శాంతినికేతన్ స్కూల్ నందు చదువుతున్నట్లు వారు తెలిపారు.చిన్నప్పటి నుంచే విద్యతోపాటు, క్రీడల వైపు కూడా ఆసక్తి చూపిస్తున్న మా కుమారుడు షాజాద్ జాతీయస్థాయిలో క్రికెట్ పోటీలకు ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు.అలాగే ఈ నెల 23వ తేదీన పట్నాలో జరిగే జాతీయ స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ క్రికెట్ జట్టు తరపున ఆడుతున్నట్లు వారు అన్నారు.క్రీడాకారుడు షాజాద్ ను జిల్లా కలెక్టర్ రంజిత్ భాష అభినందించారు. అలాగే కోడుమూరు ఎస్ఐ. ఏపీ శ్రీనివాసులు క్రీడాకారుడు షాజాద్ ను అభినందించారు.

సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఆప్కో చేనేత వస్త్రాలపై

# 30% ప్రత్యేక తగ్గింపు ఇస్తున్నట్లు ఆప్కో

ప్రత్యేక ఎంపిక చేసిన వస్త్రాలు పై 50 శాతం వరకు ఆఫర్లు

చేనేత కార్మికులను ప్రోత్సహించండి: బి. హరి ప్రసాదరావు

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 03సూర్య న్యూస్:** సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఆప్కో చేనేత వస్త్రాలపై 30% ప్రత్యేక తగ్గింపు ఇస్తున్నట్లు ఆప్కో రాజమండ్రి మండల వాణిజ్య అధికారి బి. హరి ప్రసాదరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పుగోదావరిజిల్లాలోని ఆప్కో విక్రయశాలలలో ఎంపికచేసిన చేనేత వస్త్రాలపై 50% డిస్కౌంట్ ను అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఆప్కో విక్రయశాలలలో లాలాచెరువు, హాండ్ లూమ్ హౌస్ రాజమండ్రి, జెండా పంజా రోడ్ రాజమండ్రి , కోటగుమ్మం రాజమండ్రి, గోకవరం హాండ్లూమ్ హౌస్ శివజ్యోతి థియేటర్ వద్ద , రాజమండ్రి లో గల ఆప్కో విక్రయశాలలలో పై ఆఫర్లు అందించ నున్నట్లు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా ప్రజలందరూ ఆప్కో విక్రయశాలలు సందర్శించి తమకు కావలసిన రాజమండ్రి, బందరు, వెంకటగిరి,మాధవరం, చీరాల, ఉప్పాడచీరలు, షర్టింగ్, దోవతులు, దుప్పట్లు, లుంగీలు, టవల్స్ మొదలగు చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి చేనేత వస్త్ర పరిశ్రమను ప్రోత్సహించి చేనేత కార్మికులను ఆదరించాలని కోరారు.

రాజమహేంద్రవరం పేపరుమిల్లు కార్మికులకు

# న్యాయం చేస్తాం

స్పష్టమైన హామీ ఇచ్చిన సీఎం చంద్రబాబు

కార్మికుల సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్..స్పందించిన చంద్రబాబు

**రాజమహేంద్రవరం సిటీ జనవరి03సూర్య న్యూస్:** రాజమండ్రి పేపరుమిల్లు కార్మికులకు అన్యాయం జరగనివ్వబోమని, వారికి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. మిల్లు కార్మికుల సమస్యను రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) శుక్రవారం ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అధ్యక్షతన సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లారు. దీనికి స్పందించిన చంద్రబాబు సమస్య ఏమిటని ఇప్పటికి ఎన్ని అగ్రిమెంట్లు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడిగారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరిస్తూ 2019లో టిడిపి హయాంలో పేపరుమిల్లు కార్మికులకు రూ.9 వేలకు మంచి వేతన ఒప్పంద అగ్రిమెంటు చేశామని, తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కై ఐదేళ్ళుగా కాలయాపన చేస్తూ అగ్రిమెంటు చేయలేదని దీంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని సీఎం చంద్రబాబుకు వివరించారు. దీనికి స్పందించిన చంద్రబాబు మాట్లాడుతూ మిల్లు కార్మికులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వబోమని వారికి న్యాయం చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. దీనిపై మంత్రి కందుల దుర్గేష్, మిగతా ఎమ్మెల్యేలు కూడా సూచనలు చేశారు. త్వరలో సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. చంద్రబాబు నాయుడు ని కలిసిన వారిలో ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ ఉన్నారు.

సావిత్రిబాయి పూలే మహిళల స్వేచ్ఛ సమానత్వం కోసం


# ఎనలేని కృషి చేశారు

**హొలగుంద జనవరి 03 సూర్య న్యూస్:** సావిత్రిబాయి పూలే మహిళల స్వేచ్ఛ సమానత్వం కోసం ఎనలేని కృషి చేశారని ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాప



కులు సిహెచ్ నాగరాజు కొనియాడారు. మండల కేంద్రమైన హొళగుందలో సీజనల్ హాస్టల్ నందు ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రి బాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళల హక్కులు విద్యను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు .మహిళా ఉపాధ్యాయురాలిగా బాలికలకు అణగారిన వర్గాల వారికి విద్య అవకాశాలు కల్పించేందుకు ముఖ్య పాత్ర పోషించడమే కాకుండా మహిళల స్వేచ్ఛ సమానత్వం కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు జనవరి 3 ,1831న సావిత్రిబాయి పూలే జన్మించారన్నారు అంతకుముందు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యకర్తలు సోహన్, దుర్గయ్య, బుడగ జంగాల నాయకులు బాదిగ రామాంజనేయులు ధూపం అంబులు సమ్మతిగేరి నాగరాజు మహిళల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**పుట్టపర్తి :** సత్య సాయి జిల్లా శాఖ. పుట్టపర్తి మండల వనరుల కేంద్రంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవా న్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ 2 బి.ప్రసాద్ గతో కలసి వైయస్సార్ టి. ఏ సత్య సాయి జిల్లా అధ్యక్షులు పి వి రమ ణారెడ్డి విశ్రాంత ఉపాధ్యా యులు బి. వెంకట రత్నం ఉపాధ్యాయులు రజనీకాంత్ రెడ్డి,సునీత, శకుంతల రాధా రాణి, రేణుకా ప్రశాంతి,వనిత ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు .ఈ సందర్భంగా జ్యోతీ రావు పూలే మహిళలకు విద్యకు చేసిన సేవలను కొనయాడారు. నేడు మహిళలు సమాజంలో అగ్రభాగాన వుండడానికి కారణం వారే నని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# యువతలో దాగి ఉన్న టాలెంట్ వెలికి తీసే అందుకే యువ కెరటాలు

**కృష్ణా బ్యూరో జనవరి 03సూర్య న్యూస్ :** యువతలో నూతన ఉత్తేజం కలిగించేందుకు, వారిలో దాగివున్న టాలెంట్ వెలికి







తీసేందుకు యువ కెరటాలు కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.స్థానిక హిందూ కళాశాల గ్రౌండ్స్ లో శు క్రవారం ప్రారంభమైన యువ కెరటాలు కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువతలో స్ఫూర్తి నింపి నూతన ఉత్సాహాన్ని నింపిన వివేకానందుని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. వివేకానందుని జన్మదినం జనవరి 12న యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామని దాన్ని పురస్కరించుకొని యువతలో నూతన ఉత్తేజం కల్పించాలని 2014 నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజున పాఠశాల విద్యార్థులకు రెండో రోజున కళాశాల విద్యార్థులకు అనేక ఈవెంట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈరోజు ఉదయం విద్యార్థులకు చిత్రలేఖనంలో నిర్వహించిన పోటీలకు వేలాది మంది విద్యార్థులు హాజరై తమ టాలెంట్ చూపారని అన్నారు. రేపు కళాశాల



విద్యార్థులకు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మచిలీపట్నం కేవలం బందర్ లడ్డుకే ప్రసిద్ధి మాత్రమే కాదు ఏ రంగంలోనైనా మచిలీపట్నం ముందు ఉంటుందని నిరూపించాలని విద్యార్థులకు సూచించారు. గత కార్యక్రమాల్లో ప్రపంచ చెస్ ఛాంపియన్ హంపి, నైనా జస్వాల్ వంటి ప్రసిద్ధ క్రీడాకారులు యువతలో స్ఫూర్తి నింపిన విషయం మంత్రి గుర్తు చేశారు. ఏపీకి అత్యధిక ఒలంపిక్ పథకాలు తెచ్చే విధంగా మా వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని యువతలో స్ఫూర్తిని నింపిన పోలాండ్ దేశానికి చెందిన టైక్వాండో వరల్డ్ ర్యాంకర్, రెండుసార్లు ఒలం పియన్ అయిన పెట్రిసియ (WCTA డైరెక్టర్, పోలాండ్) మరియు WCPT డైరెక్టర్ - ఇండియా, టీక్వాండో ఓపెన్ వరల్డ్ కప్ ఛాంపియన్, టీక్వాండో ఇండియన్ నేషనల్ టీం, వరల్డ్ టీక్వాండో (గ్రాండ్ స్లాం కి క్వాలిఫై అయిన మొదటి భారతీయుడు) శివమ్ త్యాగి లను మంత్రి సాలువ, మెమెంటోలతో సత్కరించారు.

అర్హత గల అభ్యర్థులు రాష్ట్ర ప్రజా పంపిణీ చౌక ధర దుకాణాలకు

# దరఖాస్తు చేసుకోవాలి

తహసిల్దార్ అజయ్ బాబు

**గోపాలపురం జనవరి 03 సూర్య న్యూస్:** మండల పరిధిలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాలకు శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు చేసుకోవాలని తహసిల్దార్ కే. అజయ్ బాబు శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. తహసిల్దార్ అజయ్ బాబు మాట్లాడుతూ మండల పరిధిలో వివిధ కేటగిరీలకు చెందిన రేషన్ దుకాణాలకు అభ్యర్థుల నియామకంలో భాగంగా స్థానిక షాప్ నెంబర్ 2 నుండి బిసి ఏ, చిట్యాల గ్రామంలో షాప్ నెంబర్ 20 నాకు నకు ఆర్థికంగా వెనుకబడిన మహిళ, (ఈ డబ్ల్యు ఎస్) షాప్ నంబర్ 21నకు స్పోర్ట్స్ కోటాకు చెందిన జనరల్ అభ్యర్థి, సంజీవపురం గ్రామములోని షాప్ నెంబర్ 25 కు ఎస్సీ మహిళ రేగులగుంట షాప్ నెంబర్ 26 కు ఓసి జనరల్ రాజంపాలెం షాప్ నెంబర్ 30 నాకు ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ లేక దృష్టి మాధ్యమం గల జనరల్ అభ్యర్థులకు అదే గ్రామానికి చెందిన షాప్ నెంబర్ 39 ఎస్సీ మహిళలకు గోపాలపురంలో క్రొత్తగా రూపొందించిన షాప్ నెంబర్ 44 జనరల్ కేటగిరీలోని ఆర్థికంగా ఎనుకబడిన తరగతులకు కేటాయించడం జరిగిందని అభ్యర్థులు ఈనెల 10వ తేదీలోగా సంబంధిత ధ్రువపత్రాల దరఖాస్తు చేసుకోవాలని కనీస సాధారణ విద్యార్హత ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత, ఆపై విద్య అర్హత క లిగిన వారు అర్హులన్నారు దరఖాస్తు తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి , 40 సంవత్సరాలు లోపు వయసు ఉన్నవారు అర్హులని తెలిపారు. దరఖాస్తు తో పాటు సంబంధిత ధ్రువపత్రాలను ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఈ నెల 10 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో 15 గడ్డివాములు దగ్ధం

- 3 లక్షల ఆస్తి నష్టం....ప్రభుత్వ ఆదుకోవాలని బాధితుల వినతి

**హొళగుంద జనవరి 03 సూర్య న్యూస్:** మండలంలోని హెబ్బటం గ్రామంలో కురుకుంద వెళ్లే రహదారి వద్ద గల ఆర్డిటి కాలనీకి సమీపంలో ఉన్న సుమారు 15 గడ్డివాములు





అనుమానాస్పద స్థితిలో అగ్నికి ఆహుతి అయినట్లు స్థానికులు పేర్కొన్నారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సంఘటన జరిగిన వెంటనే రెవిన్యూ వీఆర్వో లక్ష్మీనారాయణ రెడ్డి, వీఆర్ఏ జయప్పలు తహసిల్దార్ సతీష్ ఆదేశాల మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. ఇందులో భాగంగా కూర్మయ్య గారి శేఖన్న 2 గడ్డివాములు, సుగురు నాగయ్య రెండు గడ్డివాములు, షేక్షావలి హుస్సేన్ పీరా రెండు గడ్డివాములు, మాల కిష్టప్ప రెండు గడ్డివాములు,తిక్కయ్య చంద్రన్న, సత్తార్ తదితరుల మొత్తం 15 గడ్డివాములు బాధితులు చూస్తుండగానే అగ్నికి ఆహుతయ్యాయని స్ స్థానికులు తెలిపినట్లు అధికారులు పేర్కొన్నారు. సుమారు మొత్తం మీద మూడు లక్షల విలువ చేసే ఆస్తి నష్టం అయినట్లు బాధితులు పేర్కొన్నారు. బాధితులకు ప్రభుత్వమే అండగా ఉండి నష్టపరిహారాన్ని చెల్లించాలని గ్రామస్తులు వన్నూరప్ప, కూర్మయ్య, సీనప్ప ,గుబల్లి లక్ష్మయ్య, పకీరప్ప ,ఈరన్న, తదితరులు అధికారులను కోరారు.

సావిత్రిబాయి పూలే సేవలు

# అమూల్యమైనవి

జిల్లాలోని బాల బాలికలు ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చే విధంగా, ఆర్థిక అభివృద్ధి సాధించే విధంగా తయారు కావాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**బుక్కరాయసముద్రం జనవరి 03 సూర్య న్యూస్:** బుక్కరాయసముద్రం మండలం, కొర్రపాడు గ్రామంలో సాంఘిక సంక్షేమ పాఠశాలలో మిషన్ శక్తి%ఁ% కిషోరి వికాసంలో భాగంగా స్ట్రెంథనింగ్ సెల్ఫ్ అనంత బాలికల రక్షణ నైపుణ్యాలు, సెల్ఫ్ అవేర్నెస్, మానసిక సాధికారత మరియు ఓవరాల్ డెవలప్మెంట్ అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మరియు అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న ఆర్డిటి డైరెక్టర్ విశాల ఫెర్రర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారి 194 వ జన్మదినోత్సవం సందర్భంగా వారి గురించి






చెప్పాలంటే భార్య,భర్తలు ఇద్దరూ కలిసి సమాజం కోసం చేసిన సేవలు అమూల్యమైనవన్నారు. చదువు లేని సమయంలో సామాజిక సమస్యలను గ్రామంలోని ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి వాటిని చైతన్యపరిచి స్కూల్ లను ఏర్పాటుచేసి మహిళా అభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. జిల్లాలోని 100 పాఠశాలలలో సుమారు 50 వేలమంది బాలికలు స్వయ రక్షణ నైపుణ్యాలు, సెల్ఫ్ అవేర్నెస్, మానసిక సాధికారత మరియు ఓవరాల్ డెవలప్మెంట్ అనే అంశాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న మాట్లాడుతూ...మిషన్ శక్తి%ఁ% కిషోరి వికాసం లో భాగంగా స్ట్రెంథనింగ్ సెల్ఫ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సలహాలు సూచనల మేరకు ప్రారంభించడం జరిగిందని అన్నారు. బాలికలలో 10 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల వరకు వచ్చే టీనేజ్ సమస్యలపై అవగాహన కల్పించుట కొరకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రతి మండలాలలో నిర్వహించే విధంగా షెడ్యూల్ తయారు చేశామని, దీనికి సంబంధించి నాలుగు రిసోర్స్ టీములను నియమించడం జరిగిందని వాటిలో వీరవాహిని, బలప్రభ, సుర సేన, శక్తి సేన వంటి నామకరణం జరిగినదన్నారు. అనంతరం స్ట్రెంథ్ తెనింగ్ సెల్ఫ్ అనంతపురం జిల్లాలో 50 వేల మంది బాలికలకు స్వయం రక్షణ నైపుణ్యాలను అందించడం కోసం జిల్లాలోని 100 విద్యాసంస్థలలో మిషన్ శక్తి మరియు మిషన్ వికాసం కార్యక్రమంలో భాగంగా రూపొందించబడిన శిక్షణ కార్యక్రమ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ చేతుల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ఏపీడీ వనజా అక్కమ్మ, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, ఐసీడీఎస్ సిడిపిఓ శ్రీదేవి, ఎమ్మార్వో పుణ్యవతి, ఎంపీడీవో సల్మాన్ రాజ్, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల ధర్నా కార్యక్రమం

**హిందూపురం జనవరి 03సూర్య న్యూస్ :** మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం సి ఐ టి యు ఆధ్వర్యంలో పురం మున్సిపల్ ఆఫీసుకు ర్యాలీగా వెళ్లి అక్కడ ధర్నా చేసి కమిషనర్ కు వినతి పత్రం అంద చేయడం జరిగింది. ఈ సందర్భంగా హిందూపురం పట్టణ సిఐటియు కన్వీనర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా 45 వేల మంది కార్మికులు గత 25 సంవత్సరాల నుండి పనిచేస్తున్నా వీరికి కార్మిక చట్టాల ప్రకారం





పర్మినెంట్ గాని కనీస వేతనం కానీ కార్మిక చట్టాల ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ గాని ఏవి కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు గత 25 సంవత్సరాల నుండి ఐదు ప్రభుత్వాలు మారిన వీరి సమస్యలను ఏ ప్రభుత్వము పరిష్కరించలేదు ప్రతిపక్షంలో ఉండగా వాగ్దానాలు చేయడం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉల్లంఘించడం పరిపాటిగా మారిపోయింది గత ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని చేయలేకపోయింది అలాగే కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వము ఉన్నప్పుడు సమ్మె చేసి కొన్ని డిమాండ్స్ పైన హామీలు తీసుకోవడం జరిగింది దానికి సంబంధించి జీవోలు అమలు కావలసి ఉంది ఆ జీవోలు అమలు చేయాలని ఈనెల 10వ తేదీ నుండి నిరాహార దీక్షలు 15వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు సమ్మెలోకి వెళ్తారని రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ తెలియజేయడం జరిగింది. కార్మికుల డిమాండ్ లు రిటైర్డ్ అయిన వారి ప్లేస్ లో కుటుంబంలో ఒక ఉద్యోగంఇవ్వాలి, స్కిల్ల్ ఆ స్కిల్ ప్రకారం జీతాలు ఇవ్వాలి. ఇంజనీర్ కార్మికులకు జీవో 36 ప్రకారం జీతాలు ఇవ్వాలి. అడిషనల్ వర్కర్లను ఆప్కాస్ లో విలీనం చేయాలి. కార్మికులందరికీ సక్రమంగా పనిముట్లు ఇవ్వాలి. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కార్మికులు సిఐటియూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.